ఈనాడు విజయనగరం

బుధవారం 23 ఆగస్టు 2017 | 16 పేజీలు



నెల్లిమర్ల మండలం సారిపల్లి పారిశ్రామికవాడ వద్ద ఫైరింగ్ రేంజ్‌ను కలెక్టర్ వివేక్‌యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గురి చూసి తుపాకీ పేల్చుతున్న దృశ్యమిది.

6 లో



ఉన్నదే ఇద్దరు.. ..వారూ వెళ్లారు

● ఇదీ బొబ్బిలి పారిశ్రామికవాడలో పరిస్థితి

బొబ్బిలి, న్యూస్‌టుడే: జిల్లాలో బొబ్బిలి పారిశ్రామికవాడలో ఉద్యోగుల కొరత నెలకొంది. జిల్లాలో అతిపెద్ద పారిశ్రామిక వాడ అయినా బొబ్బిలిలో పనిచేస్తున్నది ఇద్దరే ఉద్యోగులు. ఇందులో ఒకరు ఎస్టేట్ మేనేజరు కాగా, మరొకరు సాంకేతిక విభాగం ప్రబంధకులు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్థలాలు కేటాయించడం, పరిశ్రమలు స్థాపించేలా చర్యలు తీసుకోవడం ఎస్టేట్ ఉద్యోగి చూసేవారు, పారిశ్రామికవాడలో ఇంజినీరింగు విభాగానికి సంబంధించిన అభివృద్ధి పనులు సాంకేతిక విభాగపు అధికారి చూసేవారు. ప్రస్తుతం ఇద్దరికీ బదిలీ కావడంతో ఇక్కడ కార్యకలాపాలు నిర్వహించే వారు కరవయ్యారు. ఇంజినీరింగు ప్రబంధకులకు హరిధరరావుకు అనంతపురం పదోన్నతిపై బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుత్త ఉద్యోగికి అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా అంతా చూసుకోవాల్సిన (మిగతా 15వ పేజీలో)

ఆగిన 'ఇందిరమ్మ'కు ఆర్థికసాయం

● జిల్లాలో 22వేల మందికి పైగా ప్రయోజనం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఇందిరమ్మ పథకంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించే చర్యలు చేపట్టింది. ఒక్కో ఇంటికి రూ.25 వేల చొప్పున సాయాన్ని ప్రకటిస్తూ గృహనిర్మాణ శాఖకు ఆదేశాలు వెలువడ్డాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ పెంపు వర్తింపజేస్తూ ఆదేశాల్లో పొందుపర్చారు. 22,422 మంది ఇళ్లు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వం పెంచిన ఆర్థికసాయం వీరందరికీ వర్తిస్తుంది.



కథనం 16 లో

ఈనాడు పరిశీలన

రూపాయలు తీసుకెళ్లి నీట్లో పోశారు

● అడిగేవారు లేరు..చూసేందుకు రారు

● ఇదే ధీమాతో అడ్డతోవలు తొక్కారు

● ఫలితమివ్వని ప్రావేశిక పనులు



కొమరాడ మండలం దర్భింగిలో ఏర్పాటుచేసిన నీటిపథకం ఇది. దీనికోసం రూ.2.80 లక్షలు వెచ్చించాలని అంచనా రూపొందించారు. చివరకు రూ.1.42 లక్షలతో ముగించారు. ఖర్చు సగం తగ్గించినా, నీరివ్వడంలేదు. నీటిజాడ ఎప్పుడు చూడగలమని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

మండలాల వారీగా ఈపీపీ కేటాయింపులు ఇలా

వాటర్‌షెడ్	ఈపీపీ కేటాయింపు (రూ.లక్షల్లో)	వినియోగం (రూ.లక్షల్లో)	చేపట్టిన పనుల సంఖ్య
కురుపాం	105.58	99.19	105
పార్వతీపురం	52.46	50.67	58
సాలూరు	101.84	96.38	78



సాలూరు మండలం కందుపదంలో నీటిట్యాంకుకు అనుసంధానించి రన్నింగు వాటర్ ప్రజలకు ఇవ్వాలనే ఉద్దేశంతో పైపులైను వేశారు. ఈపనుల్లో చిత్తశుద్ధి కొరవడడంతో ఇలా అతీగతి లేకుండా పైపైనే అమర్చి మమ అనిపించారు. ఇది ఎందుకూ పనికిరాని పనిగా మిగిలిపోయిందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు.

పార్వతీపురం బృందం, న్యూస్‌టుడే

ఏదైనా పథకం సఫలం కావాలంటే.. అమలుచేస్తున్న ప్రాంతంలో ప్రజలు ఆ పథకాన్ని తమదిగా సొంతం చేసుకోవాలి. అపుడే పథకం అమలులో వారు భాగస్వాములై, ఫలితాలను ఎలా తీసుకోవాలనే అంశంపై అవగాహన కలిగించుకుంటారు. ఆఉద్దేశంతోనే ప్రావేశిక పనులకు నిధులు కేటాయించి, పథకం అమలుచేసే ప్రాంతాల్లో ప్రజల అవసరాలు తీర్చి, పథకాన్ని వారికి చేరువచేస్తారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని నీటిసంరక్షణ, భూసార పరిరక్షణకు సమగ్ర జలయాజమాన్యపథకం కింద రూ.65కోట్లు కేటాయించారు. ఈనిధుల్లో 4శాతం ప్రావేశిక పనులుకు కేటాయించారు. దాదాపు (మిగతా 15వ పేజీలో)



మక్కువ మండలం దబ్బగడ్డలో రక్షితమంచినీటి ట్యాంకు నుంచి తాగునీరు అందడంలేదు. ఐడబ్ల్యుఎంపీ నిధులతో ఈట్యాంకుకు అనుసంధానించి పైపులైను అమర్చారు. దీనికోసం రూ.3లక్షలు ఖర్చుచేశారు. ఈపనితో దమ్మిడి ఉపయోగమైనా లేదు. చుక్కనీరు గ్రామస్థులు చూసి ఎరగరు.

గుమ్మలక్ష్మీపురం మండలం గొరడలో నిర్మించిన పశువుల నీటి తొట్టె ఇది. పశుసంపదే అంతంత మాత్రంగా ఉన్న గిరిజన ప్రాంతంలో పశువుల తొట్టెలు నిర్మించడం వృథాప్రయాసే. చాపరాయిబిన్నిడిలో కూడా ఇటువంటిదే నిర్మించారు. ఇవెందుకూ ఉపయోగపడటంలేదు.



బ్యాంకులు మూసివేసి నిరసన

ప్రైవేటీకరణను నిరసిస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో మంగళవారం జిల్లాలో ప్రభుత్వ రంగ బ్యాంకులు పూర్తిగా మూతపడ్డాయి. దీంతో దాదాపు రూ. 200 కోట్ల లావాదేవీలు నిలిచిపోయాయి. విజయనగరం మయూరి కూడలి వద్ద ఉద్యోగుల మానవహారంగా ఏర్పడి నిరసన ప్రకటించారు.

3 లో



మట్టి వినాయక విగ్రహాలతో పూజించండి

రెండు జిల్లాల్లో 12 వేల ప్రతిమల పంపిణీకి సిద్ధం

విజయనగరం కోట, న్యూస్‌టుడే: కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో సుమారు 12వేలు మట్టి వినాయక బొమ్మలను పంపిణీ చేస్తున్నట్లు పీసీబీ ఈఈ టి.సుదర్శనం వెల్లడించారు. మంగళవారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలందరూ వినాయక నవరాత్రులను సంతోషంగా జరుపుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో రంగుల బొమ్మలను వినియోగించొద్దని హితవు పలికారు. పీసీబీ అవసరమైన మట్టివినాయక బొమ్మలను పంపిణీ చేస్తుందన్నారు. పీసీబీలో ఉద్యోగుల కొరత ఉన్నందున హోప్, స్పార్క్‌సొసైటి, చీపురుపల్లి ఆశయ యూత్ ఫౌండేషన్, నాఉూరు విజయనగరం, చీపురుపల్లి చేయూత సంస్థ, శ్రీకాకుళం రెడ్‌క్రాస్ సొసైటి, విజయనగరం గ్రీన్‌కోర్ జిల్లా సమన్వయకర్తల సహకారంతో మట్టి వినాయక బొమ్మలను పంపిణీ చేస్తామన్నారు. విజయనగరంలో ఆర్టీసీ కాంప్లెక్సు, కలెక్టరేట్ కూడలి, రింగ్‌రోడ్డు రైతుబజారు, మూడులాంతర్ల కూడలి, బొబ్బిలి, చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద బొమ్మల పంపిణీ చేస్తున్నామన్నారు. శ్రీకాకుళంలో ఆర్టీసీ కాంప్లెక్సు, ఏడురోడ్ల కూడలి, పురపాలక కార్యాలయం దగ్గర, చిలకపాలెం కూడలి వద్ద బొమ్మల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రజలంతా రంగుల వినాయక బొమ్మలను వినియోగించి నీటిని కలుషితం చేయొద్దని, మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని ఆయన విజ్ఞప్తి కోరారు.

ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి



సమావేశమైన డి.వై.ఎఫ్.ఐ. సభ్యులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం. సూర్యరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్‌బీజీ భవనంలో డి.వై.ఎఫ్.ఐ. ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాలను భర్తీ చేస్తామని అధికారంలోకి వచ్చిన మోదీ, చంద్రబాబు మాట తప్పారని విమర్శించారు. ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నేటికి రాష్ట్రంలో నిరుద్యోగభృతి అమలుకావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 24, 25 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా కన్వీనరు ముఖేష్, ఏజెన్సీ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.రామస్వామి, మోహన్, విజయనగరం ప్రతినిధి గణేష్ పాల్గొన్నారు.

సహజ మరణానికి ...రూ.2 లక్షలు...

- ధీమా పెంచిన చంద్రన్న బీమా
- జిల్లాలో 11,40,682 మందికి ప్రయోజనం



విజయనగరం కోట, న్యూస్‌టుడే: జిల్లాలో ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయ కూలీలు..అసంఘటితరంగ కార్మికులే. ప్రతి నెలా సంపాదిస్తున్న అతి తక్కువ వేతనంతో వీరు కుటుంబాలను అతికష్టం మీద పోషిస్తూ జీవనం కొనసాగిస్తుంటారు. ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో కుటుంబాలను పోషిస్తున్నా అనారోగ్యానికి గురైన, ప్రమాదవశాత్తు ఇంటి పెద్ద మరణించిన కుటుంబాలు వీధిన పడతాయి. ఎటువంటి ఆధారం లేకపోవడంతో ఇంటిపెద్దను కోల్పోయి అవస్థలు ఎదుర్కొంటున్న కుటుంబాల కష్టాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం చంద్రన్నబీమా పథకం ద్వార కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పిస్తోంది.

చంద్రన్న బీమాలో సభ్యత్వం ఉన్న వ్యక్తి ప్రమాదవాశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు వారి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తుంది. ప్రమాదంలో పూర్తిగా అంగవైకల్యలంగా ఏర్పడిన రూ.5 లక్షలు అందిస్తారు. ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో చేయూతనిచ్చేందుకు గతంలో సహజ మరణానికి అందించిన రూ.30 వేలను తాజాగా రూ.2 లక్షలకు పెంచింది. ఈ పరిస్థితితో జిల్లాలో సుమారు 11,40,682 సభ్యత్వం ఉన్న బీమా లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుంది. సెర్ప్, కార్మిక శాఖ అధికారులు రూ.2 లక్షలు పెంచే విషయమై జిల్లాలో సభ్యత్వం ఎంతమందికి ఉంది, ఎన్ని క్లైయిమ్‌లు అందించామని ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ప్రభుత్వం పెంచిన రూ.2 లక్షలు మొత్తం త్వరలోనే అమలవుతుందని కార్మిక శాఖ అధికారులు తెలిపారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కార్మిక శాఖ అధికారుల సమావేశంలో ఈ విషయమై చర్చకు వచ్చింది. త్వరలోనే రూ.2 లక్షలు అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తర్వులు జారీచేస్తారని సమావేశంలో పాల్గొన్న అధికారులకు సెర్ప్, కార్మిక శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అసంఘటిరంగ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొత్తగా సభ్యత్వాలు ప్రారంభం

జిల్లాలో సుమారు 11,40,682 మంది ప్రస్తుతం చంద్రన్న బీమాలో సభ్యత్వం ఉన్నారు. గతేడాది సభ్యత్వ నమోదు చేయడంతో వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు నమెదు చేసుకున్నారు. జిల్లాలో గత నాలుగు నెలలుగా సభ్యత్వాలు జరగట్లేదు. ఈ పరిస్థితితో కొత్త సభ్యత్వ నమోదు నిలిచిపోయాయి. ఈ నెల 25 నుంచి కొత్తగా చంద్రన్న బీమాలో సభ్యత్వం కల్పించేందుకు జిల్లాలో వెలుగు అధికారులు సిద్ధమవుతున్నారు. కొత్తగా సభ్యత్వాలు ప్రారంభిస్తే జిల్లాలో మరో 50 వేల మంది సభ్యత్వం తీసుకునే అవకాశముందని వెలుగు అధికారులు చెబుతున్నారు.

ప్రచారం లేక ఇబ్బందులు

చంద్రన్న బీమాలో 18 నుంచి 70 సంవత్సరాలు వయసున్న వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు చేరవచ్చు. సభ్యత్వం తీసుకొని చేరితే చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ప్రమాదంలో చనిపోతే రూ.5 లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి రూ.3,62,500, బీమాలో సభ్యత్వం ఉన్న వారు పిల్లలు 9, 10, ఐటీఐ చదివితే సంవత్సరానికి రూ. 1,200 అందిస్తారు. సభ్యత్వం తీసుకున్న వారి తరపున కార్మిక శాఖ బీమా సంస్థలకు ప్రీమియం చెల్లిస్తుంది. పథకంలో చేరిన వారికి అనేక ప్రయోజనాలు ఉన్నా జిల్లాలో ఈ పథకంపై ప్రచారం లేకపోవడంతో లబ్ధిదారులకు సమాచారం తెలియట్లేదు. వెలుగు, కార్మిక శాఖలతో పాటు, జిల్లాలో అన్ని మండలపరిషత్తు కార్యాలయాలు, తహసీల్దారు కార్యాలయాల్లో ఈ పథకం ప్రయోజనాలు వివరిస్తూ కరపత్రాలను, ప్రచార బోర్డులను అందుబాటులో ఉంచాలి. జిల్లాలో ఎక్కడా ప్రచారం కనిపించట్లేదు. ఈ పథకం పూర్తి వివరాలు ఎవరూ ఇస్తారో ప్రజలకు తెలియట్లేదు. చంద్రన్నబీమా పథకంపై విస్తృత ప్రచారం కల్పిస్తే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతంది.

అందరూ వినియోగించుకోవాలి

చంద్రన్న బీమా పథకంతో ఎంతో ప్రయోజనం. ప్రభుత్వం అసంఘటిత రంగకార్మికులకు మేలు చేయాలని ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా ప్రచారం చేస్తున్నాం. అవకాశమున్న ప్రతిఒక్కరిని సభ్యులుగా చేర్చి ప్రయోజనాలు కల్పిస్తాం.

— మురళి, వెలుగు ఏపీడీ

పాఠశాల క్రీడల తేదీలు ఖరారు

రేపటి నుంచి వచ్చే నెల 6 వరకు ఎంపికలు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఏటా నిర్వహించే స్కూల్‌గేమ్స్ ఈ ఏడాది ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరగనున్న జిల్లా స్థాయి ఎంపికలను విజయవంతం చేయాలని విద్యాశాఖ అధికారిణి ఎస్.అరుణకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని యాజమాన్యాల కింద వివిధ పాఠశాల్లో విధులు నిర్వర్తిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని, ప్రతిభావంతులను వెలికి తీసేలా ఎంపికలు ఉండాలన్నారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని, ఏ విభాగాలకు ఎప్పుడు ఎంపికలు ఉంటాయన్నది ముందుగా విద్యార్థులకు తెలిసేలా సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి లింగేశ్వరరెడ్డి, ఎస్ఎస్ఏ అధికారి వి.లక్ష్మణరావు, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి కోరాడ సూర్యప్రభావతి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

24న పోటీలు జరిగే ప్రాంతాలు ఇవే

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ 2017-18 సంవత్సరానికిగాను నిర్వహించనున్న జిల్లా స్థాయి ఎంపికలకు సంబంధించిన తేదీలు, ప్రాంతాల వివరాలను కార్యదర్శి కోరాడ సూర్యప్రభావతి తెలిపారు. * 24న అండర్-14 క్రికెట్, అండర్-14, 17 బాల బాలికలకు బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ ఎంఆర్ మైదానంలోను, అండర్-14, 17 బాల బాలికలకు లాన్ టెన్నిస్ సిటీక్లబ్‌లో, బాక్సింగ్, హ్యాండ్ బాల్, ఫుట్‌బాల్ రాజీవ్ క్రీడా మైదానాల్లో ఉంటాయని పేర్కొన్నారు.

'రైతు రథం' ట్రాక్టర్లు పెరిగాయ్

కొత్తవలస, న్యూస్‌టుడే : రైతు రథం పథకం కింద ప్రభుత్వం ఈ ఏడాది తొలిసారిగా ప్రవేశపెట్టిన ట్రాక్టర్ల మంజూరు కేటాయింపులు జిల్లాకు పెరిగాయి. ఈ పథకం కింద జిల్లాకు మొదటి విడతగా 320 పెద్ద ట్రాక్టర్లు ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. తాజాగా మరో 208 కేటాయించారు. రెండు విడతల్లో జిల్లాకు మొత్తం 528 మంజూరు చేసినట్లయ్యింది. ఎస్‌డీపీ పథకంలో వ్యవసాయ యాంత్రీకరణ కింద రైతు రథం విభాగంలో వీటిని మంజూరు చేశారు. ఇందులో 91 ట్రాక్టర్లు ఎస్సీలకు, 27 ట్రాక్టర్లు ఎస్టీలకు, 410 ట్రాక్టర్లు జనరల్ కేటగిరీ వారికి కేటాయించారు. ఈమేరకు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు(ఏడీఏ)కార్యాలయాలకు జిల్లా సంయుక్త సంచాలకులు లీలావతి సమాచారం పంపారని కొత్తవలస ఏడీఏ కె.మహరాజన్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. నియోజకవర్గాలు, కేటగిరీల వారీగా ట్రాక్టర్ల కేటాయింపుల వివరాలు దిగువ పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు.

కేటగిరి వారీగా కేటాయింపులు

నియోజకవర్గం పేరు	మొదటి విడతలో కేటాయింపు	రెండో విడతలో కేటాయింపు	ఎస్సీలకు	ఎస్టీలకు	జనరల్‌కి	మొత్తం కేటాయింపులు
విజయనగరం	8	8	3	--	13	16
నెల్లిమర్ల	39	25	11	1	52	64
శృంగవరపుకోట	39	25	11	2	51	64
చీపురుపల్లి	39	25	11	1	52	64
గజపతినగరం	39	25	11	1	52	64
పార్వతీపురం	39	25	11	3	50	64
బొబ్బిలి	39	25	11	3	50	64
సాలూరు	39	25	11	8	45	64
కురుపాం	39	25	11	8	45	64

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు: జేడీ



మాట్లాడుతున్న జేడీ లీలావతి

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు చేరువ చేసి సాగు చేపట్టేలా కృషి చేయాలని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు లీలావతి సూచించారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై మంగళవారం విజయనగరం యూత్ హాస్టల్‌లో కొత్త క్లస్టర్లలో గల బహుళ ప్రయోజన విస్తరణాధికారులకు(ఎంపీఈవో) లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జేడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ తరగతులను వినియోగించుకుని రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించాలన్నారు. భూమి సారవంతానికి పచ్చిరొట్ట ఎరువులు వినియోగించేలా చూడాలని, విత్తనశుద్ధి చేసినపుడు బీజామృతం, చీడపీడల నివారణకు ద్రవజీవామృతం పిచికారి చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్ర కృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడులు పొందడమే కాకుండా, రసాయనక అవశేషాలు లేని పంట ఉత్పత్తులను పొందగల్గుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పథక సంచాలకులు ఎస్.ఎం.బాషా, రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ ఎం.శ్రీనివాసరావు, విజయ్, హేమసుందర్, జానకి పాల్గొన్నారు.



ఈ చిత్రం చూడండి.. పిల్లాడి స్పీచ్ థెరపి చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ.. ఎవరు చేసే పని వారు చేస్తే బాగుంటుంది. గజపతినగరంలోని భవిత కేంద్రంలో మాత్రం స్పీచ్‌థెరపిస్టు లేక పోవడంతో సహిత ఉపాధ్యాయుడే మాటలు నేర్పిస్తున్నారు.

భవిత అగమ్యగోచరం

- అత్యవసరాలు గల పిల్లలకు సక్రమంగా అందని సేవలు
- నామమాత్రంగా మారిన కేంద్రాలు

అత్యవసరాలు గల పిల్లలు ఇళ్లకు పరిమితం కాకూడదని, వారూ అందరిలా చదువుకోవాలి.. అంగవైకల్యం, బుద్ధిమాంద్యం నుంచి బయటి పడి సాధారణ పిల్లల్లా మారి మంచి భవిష్యత్తు పొందడానికి ప్రభుత్వం భవితా కేంద్రాలను ఏర్పాటు చేసింది. చెప్పడానికి.. వినడానికి ఇదంతా బాగానే ఉన్నా ఆచరణలోకి వచ్చేసరికి ఈ కేంద్రాల ఉద్దేశం నెరవేరడం లేదు. జిల్లాలోని పలు భవితా కేంద్రాలను న్యూస్‌టుడే బృందం పరిశీలించగా అనేక లోపాలు, సమస్యలు వెలుగులోకి వచ్చాయి.

న్యూస్‌టుడే పరిశీలన

న్యూస్‌టుడే, సాలూరు, బృందం

జిల్లాలోని 34 మండలాల్లో 12 భవిత కేంద్రాలు, 22 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 594 మంది దివ్యాంగులు సేవలు పొందుతున్నారు. ఈ కేంద్రాల్లో సహిత విద్యతో పాటు అంగవైకల్యం నుంచి బయటపడేందుకు సేవలు అందించాల్సి ఉంది. ఈ సేవలు మాత్రం ఎక్కడా పూర్తిస్థాయిలో అందడం లేదు. బుద్ధిమాంద్యం, మానసిక వికలాంగుల్లో ఎలాంటి మార్పులు రావడం లేదు. దీంతో పిల్లలను కేంద్రాలకు తీసుకురావడం చాలామంది మానేశారు.



సాలూరులోని కేంద్రంలోని వృథాగా స్పీచ్ థెరపి పరికరాలు

వ్యాయామ చికిత్స కొంత మెరుగే..: ఈ కేంద్రాల్లో వారానికి ఒకసారి దివ్యాంగులైన పిల్లలకు వ్యాయామ నిర్వహిస్తుంటారు. ఈ సేవలు మెరుగ్గానే అందుతున్నాయి. పిల్లలు కూడా వైకల్యం నుంచి బయటపడి మంచి ఫలితాలు పొందుతున్నారు. పుట్టుకతో అంగవైకల్యం, అవయవాలు వంకర్లు తిరగడం, కాళ్లు, చేతులు చాపలేకపోవడం వంటి ఎన్నో సమస్యలు వ్యాయామ చికిత్సతో నయమవుతున్నాయి.

వీటిని మరిచిపోయారా..?: జిల్లాలోని భవిత కేంద్రాలలో ఎక్కడా మానసిక వ్యాధుల నిపుణులు, స్పీచ్ థెరపిస్టు సేవలు అందడం లేదు. ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు నియామకాలే చేపట్టలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బుద్ధిమాంద్యం, మానసిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు అన్ని మండలాల్లో ఉన్నారు. వీరికి వైద్య సేవలు అందడం లేదు. అవసరమైతే విజయనగరం, విశాఖపట్టణం తీసుకెళ్తున్నారు. మానసిక వైద్యులను అందుబాటులో ఉంచితే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మాట్లాడే అవకాశం ఉండీ మాట్లాడలేని వారు, చెవిటి, మూగ పిల్లలకు స్పీచ్ థెరపి అవసరం. అన్ని కేంద్రాలకు వీటికి సంబంధించిన పరికరాలు అందించారు. ఇందుకు అవసరమైన వారిని నియమించకపోవడంతో చాలాచోట్ల సహిత విద్య బోధకులే స్పీచ్ థెరపి చేస్తుండడం గమనార్హం. వీరు నిపుణులు కాకపోవడంతో ఆశించిన ఫలితాలు రావడం లేదు. మానసిక వైద్య నిపుణులు లేకపోవడంతో చాలామంది పిల్లలు చికిత్స పొందలేక ఇళ్లకే పరిమితమవుతున్నారు.

శస్త్రచికిత్సలు ఉత్తిమాటేనా..?: అత్యవసరాలు గల పిల్లలకు అవసరమైన శస్త్రచికిత్సలు ప్రభుత్వమే ఉచితంగా చేయించి, పూర్తిస్థాయి వైద్య అందించాలి. గత మూడేళ్లుగా ఎక్కడా పిల్లలకు శస్త్రచికిత్సలు చేయించిన దాఖలాలు లేవు. దివ్యాంగులకు అవసరమైన పరికరాలు మంజూరు కావడం లేదు. గ్రహణ మొర్రి, కాళ్లు, చేతులు వంకర్లుపోవడం, ఇతర సమస్యలున్న వారిలో శస్త్రచికిత్సలు అవసరమైన గుర్తించినా ప్రయోజనం లేదు. దివ్యాంగులకు పరికరాలు కూడా ఇవ్వడం లేదని బాధితులు చెబుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

భవిత కేంద్రాలలో మానసిక వైద్య నిపుణులు, స్పీచ్ థెరపిస్టుల అవసరం ఉంది. ఈ విషయమై దూరదృశ్య సమావేశంలో ఉన్నతాధికారులతో చర్చించాం. జిల్లాలో పోస్టుల కోసం ప్రతిపాదించాం. ప్రభుత్వం నుంచి అనుమతులు రావాలి. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించాం. విశాఖలోని సెవన్ హిల్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడాం. పైనుంచి ఆదేశాలు రాగానే చేయిస్తాం.

- లక్ష్మణరావు, సర్వశిక్ష అభియాన్ సమన్వయకర్త, విజయనగరం

జిల్లాలో ఇదీ పరిస్థితి..

- సాలూరు పట్టణంలోని భవిత కేంద్రంలో 22 మంది పేర్లు నమోదు చేసుకోగా రోజు సుమారు 16 మంది హాజరవుతున్నారు. ప్రతి మంగళవారం వ్యాయామ చికిత్స చేస్తున్నారు. స్పీచ్‌థెరపి సహిత విద్య ఉపాధ్యాయులే అందిస్తున్నారు. ఈ కేంద్రంలో ముగ్గురు మానసిక వికలాంగులు ఉన్నారు. పిల్లలను వారి తల్లిదండ్రులు విజయనగరం, విశాఖపట్టణం తీసుకెళ్లలేక పోతున్నారు. గతంలో స్థానికంగా మానసిక వైద్య నిపుణులకు చూపించగా రాసిచ్చిన మందులనే ఇప్పటికీ వాడుతున్నారు.
- గజపతినగరం భవిత కేంద్రం పరిధిలో 51 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో పది మంది ఇంటి వద్దే (హోంబేస్డ్) విద్య నందుకుంటున్నారు. వ్యాయామ చికిత్సకు 20 మంది వస్తుంటారు. 16 మందికి ఉపకార వేతనాలు అందుతున్నాయి. సహిత విద్య ఉపాధ్యాయుడే స్పీచ్ థెరపి ఇస్తున్నారు.
- గరివిడిలో 15 మంది పిల్లలున్నారు. ప్రతి బుధవారం స్పీచ్ థెరపిస్టు వస్తున్నారు. సోమవారం వ్యాయామ చికిత్స అందిస్తున్నారు. మానసిక వైద్య నిపుణులు లేరు. శస్త్రచికిత్స కోసం పలువురు పిల్లలను గుర్తించినా ఇప్పటివరకు చేయలేదు.
- కొత్తవలస భవిత కేంద్రంలో 16 మంది అత్యవసరాలు గల పిల్లలు ఉన్నారు. వ్యాయామ చికిత్స కోసం 22 మంది పేర్లు నమోదు చేసుకోగా వారానికి 12 మంది మాత్రమే వస్తున్నారు. రెండేళ్ల కిందట 8 మందికి శస్త్రచికిత్సలు చేశారు. మానసిక వైద్య నిపుణులు, స్పీచ్ థెరపి సేవలు అవసరం.
- వేపాడ కేంద్రం పరిధిలో 125 మంది పిల్లలున్నట్లు సర్వేలో గుర్తించారు. వీరిలో 16 మంది మాత్రమే పేర్లు నమోదు చేసుకోగా 8 మంది వరకు హాజరవుతున్నారు.



ఈ చిత్రం చూడండి. ఈమె పేరు మంగ.. ప్రతి రోజు తన మానసిక వికలాంగురాలైన కూతురు దీవెన కుమారిని తీసుకొని నిత్యం సాలూరు భవిత కేంద్రానికి వస్తున్నారు. ఇక్కడ మానసిక వైద్య నిపుణులు లేకపోవడం.. విజయనగరం, విశాఖ తీసుకెళ్లే స్తోమత లేకపోవడంతో ఇలా రోజూ తీసుకొచ్చి ఇంటికి వెళ్తున్నారు. గతంలో వైద్యునికి చూపించగా రాసిచ్చిన మందులనే వాడుతున్నారు.

నిలిచిన రూ.200 కోట్ల లావాదేవీలు

జిల్లా వ్యాప్తంగా మూతపడిన ప్రభుత్వ బ్యాంకులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం జిల్లాలో యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో పాల్గొనడంతో ప్రభుత్వ రంగ బ్యాంకులు పూర్తిగా మూతపడ్డాయి. బ్యాంకు ఉద్యోగులతో పాటు అధికారులు సమ్మెలో పాల్గొనడంతో బ్యాంకులకు పూర్తిగా తాళాలుపడ్డాయి. విజయనగరం, సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, చీపురుపల్లి, గరివిడి, ఎస్.కోట గజపతినగరం, నెల్లిమర్ల ప్రాంతాల్లో బ్యాంకు ఉద్యోగులు తమ ప్రాంతాల్లోనే నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలో 300 ప్రభుత్వరంగ బ్యాంకు శాఖలు మూతపడడంతో సుమారు రూ.200 కోట్లు బ్యాంకింగ్‌లావాదేవీలు నిలిచిపోయాయి. ఖాతాదారులు సంబంధిత బ్యాంకుల ఏటీఎంలను వినియోగించుకున్నారు. మంగళవారం సాయంత్రం వరకు ఏటీఎంల్లో నగదు నిల్వలు ఉన్నా సాయంత్రమయ్యే సరికి నగదు లేకపోవడంతో ఖాతాదారులు కాస్త ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రైవేటీకరణ నిలిపివేయాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థలకు ఇచ్చిన కోట్లాది రూపాయల మొండిబకాయిలు రుణాలను వసూలు చేయాలని యుఎఫ్‌బీయూ జిల్లా కన్వీనర్ పి.సతీష్, అధ్యక్షుడు మురళీ శ్రీనివాస్, కార్యదర్శి మధుసూదనరావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో బ్యాంకు ఉద్యోగులు స్థానిక ట్యాంక్‌బండ్ రోడ్డు నుంచి నిరసన ర్యాలీ నిర్వహించారు. మయూరికూడలి వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం ఆర్టీసీకాంప్లెక్సు ఎస్‌బీఐ శాఖ వద్ద ధర్నా నిర్వహించి పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం దశలవారీగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని ఆరోపించారు. ప్రైవేటు బ్యాంకులు ఎక్కువైతే పేద, మధ్యతరగతి ప్రజలు బ్యాంకింగ్ సేవలు పొందేందుకు అనేక అవస్థలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. బ్యాంకుల విలీనం చేయడం వలన ఉపాధి అవకాశాలు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు కోట్లాది రూపాయిలు రుణాలిచ్చి వసూలు చేసేందుకు శ్రద్ధ వహించకపోవడంతో ప్రజలపై భారం పడుతుందని ఆవేదన చెందారు. ఖాతాదారులపై విధిస్తున్న సేవా రుసుంలను తగ్గించాలని డిమాండ్ చేశారు. సభ్యులు సూర్యలక్ష్మి, గుప్తా, శాంతీశ్వరరావు, సంతోష్, రమణమూర్తి, శ్రీకాంత్, దొర, నాగేశ్వరరావు, ప్రవీణ్ కిరణ్ పాల్గొన్నారు.



నిరసనలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 92; డ్రెస్డ్: 154; స్కిన్‌లెస్: 164; వెన్‌కాబ్: లైవ్: 93; డ్రెస్డ్: 130; స్కిన్‌లెస్: 153, సుగుణ: లైవ్ 94; డ్రెస్డ్: 136; స్కిన్‌లెస్: 160.

శృంగవరపుకోట

చంద్రన్న బీమా చెల్లింపు

సోంపురం(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన గొర్రుపోటు తమ్మునాయుడు(56) దహన సంస్కారాలకు రూ. 5000 గ్రామ సర్పంచి మురిపిండి గంగరాజు చేతుల మీదుగా మంగళవారం కుటుంబీకులకు పంపిణీ చేశారు. గ్రామ పెద్ద జాగరపు రామునాయుడు, గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, బీమా మిత్ర లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసకులు సామర్థ్యాలను పెంచుకోవాలి

జామి, న్యూస్‌టుడే: జామి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జామి, విజినిగిరి క్లస్టరు ఉపాధ్యాయులకు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అభ్యాసకులు సామర్థ్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి జె.జయశ్రీ, విజినిగిరి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అర్.వేణుగోపాల్‌పట్నాయక్, సీఆర్పీలు గోపి, ఎర్నాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుర్రకు పదును పెట్టారు



పిల్లలు తయారు చేసిన, అల్లిన వస్తువులు

ధర్మవరం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: విద్య మానసిక వికాసానికి, జ్ఞాన సముపార్జనకు దోహదపడి మనిషిని ఉన్నతుడిని చేస్తుంది. మూర్తిమత్వం, అభివృద్ధి చెందాలంటే విద్యను పనితో అనుసంధానం చేయాలి. విద్యార్థి దశ నుంచే కుట్లు, అల్లికలు, నేత, చిత్రలేఖనం, మొక్కల పెంపకం, ప్రింటింగు, బైండింగు, వ్యర్థాలతో అలంకరణలు, బుట్టలు, కాగితపు పువ్వులు, పేపరు క్విల్ట్ ఆర్టు వంటి ఉత్పాదక అంశాల పట్ల ఆసక్తి కలిగించి శిక్షణ ఇచ్చినట్లు అయితే, జీవనోపాధి కలిగి నిత్య జీవితావసరాలు తీరుతాయనే ఉద్దేశంతో 'మహాత్మాగాంధీ' బేసిక్ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టారు. శరీరంలో అన్ని భాగాలకు పని కల్పించేటట్లు ఉండాలని, శారీరక శ్రమ కూడా విద్యలో భాగమైతేనే నిజమైన విద్య అని 'ఈశ్వరీభాయి' విద్యా కమిటీ సూచించింది. అప్పటి నుంచి విద్యా వ్యవస్థలో 'పని విద్య' ఒక భాగమైంది. మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పని విద్య ఉపాధ్యాయినిగా పని చేస్తున్న నవర సూర్యకుమారి విద్యార్థులకు ఊలుతో వివిధ గృహాలంకరణలు, కుట్లు, అల్లికలు, ఎంబ్రాయిడరీ, వ్యర్థాలతో వస్తువులు తయారీలో తర్ఫీదునిచ్చి తయారు చేయిస్తూ వారిలో వృత్తి విద్యా నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నారు.

కుట్లు..అల్లికలపై శిక్షణ

☛ ధర్మవరం గ్రామానికి చెందిన జె.దుర్గాభవానీ ఈ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. ఎంబ్రాయిడరీ, గొలుసుకుట్టు, బ్యాక్‌స్టిచ్ నేర్చుకున్నానని, ఈ విద్య ఎంతో ఆసక్తిని కలిగించిందని చెబుతోందామె. ☛ మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎస్.పూర్ణిమ ఏడోతరగతి చదువుతోంది. వివిధ రకాలైన కాగితపు కత్తిరింపులు, కాగితపు పువ్వులు, పేపరు క్విల్ట్ ఆర్టు నేర్చుకున్నానని ఆమె తెలిపారు. ☛ఎస్.కోట గ్రామానికి చెందిన జె.భార్గవి తొమ్మిదో తరగతి చదువుతోంది. వ్యర్థపదార్థాలతో పెన్‌స్టాండు, ఇతర వస్తువులు తయారు చేశానని, అంతర్జాలంలో చూసి మరి కొన్ని నమూనాలు తయ్యారు చేయడం నేర్చు కుంటున్నానని ఆమె తెలిపారు.

"పని విద్య వల్ల మానసిక, శారీరక శ్రమ తో పాటు సృజనాత్మకత, అవగాహన, ఆత్మవిశ్వాసం పెరుగుదల, మానసిక ఆనందం కలుగుతాయి. జీవనోపాధికి దోహదపడతాయి. నాలుగ్గేళ్లుగా పాఠశాలలో పిల్లలకు పని విద్య తరగతులు నిర్వహిస్తున్నాను".

- నవర సూర్యకుమారి, పని విద్య ఉపాధ్యాయిని, ధర్మవరం



విద్యార్థులు తయారు చేసిన అలంకరణలు

ఉత్సవాల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని ఏ గ్రామంలో ఎక్కడ వినాయకచవితి ఉత్సవాలు నిర్వహించినా పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. వినాయక చవితి ఉత్సవాలను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు. ఎటువంటి పరిణామాలు జరిగినా వారిని బాధ్యులను చేస్తామన్నారు. తగిన జాగ్రత్తలతో ఆనందోత్సాహాల మధ్య ఉత్సవాలను నిర్వహించుకోవాలని చెప్పారు.

మట్టి వినాయకుడిని అంతా వాడాలి

జామి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడి ప్రతిమను వాడాలని జామి పోలీస్ స్టేషను ఎస్.ఐ. ఎస్. రాజు కోరారు. మంగళవారం జామి పోలీస్‌స్టేషనులో బంక మట్టితో ఆయన స్వయంగా మట్టి వినాయకుడ్ని తయారు చేసి చూపించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడు వాడకం మంచిదని హితవు పలికారు. సమారు 10 నిముషాల్లో చూడముచ్చటగా మట్టితో వినాయకుడి విగ్రహాన్ని చేసి చూపించారు. జాతర నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని, వృద్ధుల్ని, పిల్లల్ని నిమజ్జనానికి తీసుకు వెళ్లొద్దని కోరారు. నిర్వాహకులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

'బీసీల రిజర్వేషన్లు కొల్లగొట్టలేదు'

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: తెలగాలకు రిజర్వేషన్లు కల్పించమని ప్రభుత్వాన్ని గత కొంతకాలంగా కోరుతున్నామని బీసీల రిజర్వేషన్లను కొల్లగొట్టి తమకు కల్పించమని చెప్పడం లేదని జిల్లా తెలగా సంక్షేమ సంఘ అధ్యక్షులు చనమల్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన 'న్యూస్‌టుడేతో చరవాణిలో మాట్లాడారు. రాష్ట్ర బీసీ సంఘ నాయకులు కేశన శంకరరావు, డేరంగుల ఉదయ్‌కిరణ్ తెలగా, కాపులను బీసీలలో చేర్పించడం వల్ల బీసీలు నష్టపోతారని, తెలగాలను బీసీలలో చేర్పించితే సహించబోమని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. తప్పనిసరిగా ప్రభుత్వం అందరికీ అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని తెలగాలకు న్యాయం చేయాలన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సత్కారం

కొట్యాడ(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు కె.ముత్యం, మరో తొమ్మిది మంది ఉపాధ్యాయులను గ్రామస్థులు, ఉపాధ్యాయులు వేర్వేరుగా ఘనంగా సత్కరించారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు సింగంపల్లి అప్పారావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలను ప్రగతిపథంలో నడిపించారని చెప్పారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు, ట్రిపుల్ ఐటీ సాధన వంటి పరిణామాలు మెచ్చుకోదగ్గవని కొనియాడారు. ఉపాధ్యాయుల బోధన చెప్పుకోదగ్గదని పలువురు సేవలను కొనియాడారు. అదే స్ఫూర్తిని పాఠశాలలో కొనసాగించాలని వారంతా కోరుకున్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి సమావేశాలు

కొత్తవలస, న్యూస్‌టుడే: భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాలు సెప్టెంబరు 9, 10, 11 తేదీల్లో విజయనగరంలో నిర్వహిస్తున్నట్లు ఎస్.కోట నియోజక వర్గ అధక్ష, కార్యదర్శులు కె. సన్యాసిపాత్రుడు, ఆర్.శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార గోడ పత్రికను కొత్తవలసలో మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు జ్యోత్స్న, స్వాతి, వినయభాస్కర్, రామలక్ష్మి, శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ

నరపాం(కొత్తవలస), న్యూస్‌టుడే: కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఉద్యోగ ప్రయత్నంలో ఇంటర్వ్యూను ఎదుర్కోవడం, మంచి ఉద్యోగాలు సాధించడానికి వీలుగా రెండు రోజులపాటు కళాశాలలో నైపుణ్యత శిక్షణ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డ్బావి.ఆర్.కె.నరసింహరాజు ఆధ్వర్యంలో కళాశాల శిక్షణ-ఉపాధి కల్పన అధికారి డ్బాఅడపా శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ అసోసియేషన్(ఏపీఐటీఏ) ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్‌పై సోమ, మంగళవారాలు శిక్షణ ఇచ్చారు. దీంట్లో కళాశాలలో బీటెక్ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న 200 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారని శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. అనుభవజ్ఞులైన శిక్షకులు కెఆర్‌జె కెన్నిడైబాబు, ఏపీఐటీఏకి చెందిన మాధురితోపాటు కళాశాలకు చెందిన ఆర్.సుబ్బలక్ష్మి, నమ్రత శిక్షణ ఇచ్చారని వెల్లడించారు.



శిక్షణలో మాట్లాడుతున్న మాధురి

ప్రత్యేక అవసరాల పిల్లలకు వైద్య సేవలు

వేపాడ, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మండల విద్యాధికారి ఎం. నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు పిల్లలకు ఎమ్మార్సీలో ఫిజియోథెరఫీ చేశారు. ఎం.ఇ.ఒ., మాట్లాడుతూ ఇతర వ్యాధులకు కూడా ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వీటిని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ పి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాలను విక్రయిస్తూ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మెకు దిగారు దీంతో ఎస్.కోట పట్టణంలో ఉన్న స్టేట్‌బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆంధ్రాబ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకు, కెనరా బ్యాంకు, తదితర బ్యాంకులన్నీ మూతపడ్డాయి. స్టేట్ బ్యాంకు (ఎడీబీ) ఉద్యోగుల సంఘం కార్యదర్శి వి.వెంకటేష్, హరి, ఆంధ్రా బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో ఉద్యోగులు ఉదయం స్థానిక స్టేట్‌బ్యాంకు ప్రధానశాఖ నుంచి ర్యాలీగా ఆకుల డిపో వరకూ వెళ్లి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డిమాండ్లు పరిష్కరించాలంటూ నినదించారు. పట్టణంలో బ్యాంకులన్నీ మూతపడటంతో వినియోగదారులు అవస్థలు పడ్డారు.



బ్యాంకు ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

డిగ్రీ కళాశాల అధ్యాపకుల ఆందోళన

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయ అధ్యాపకులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులకు రావాల్సిన యూజీసీ 7వ వేతన సవరణ జీతాలు రానందుకు నిరసనగా ఎఐఎఫ్‌యుసీటీఓ పిలుపు మేరకు ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మంగళవారం ఉదయం బ్లాక్‌డే పాటించారు. కళాశాల అధ్యాపకులు డిమాండ్లు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. తక్షణమే 7వ యుజీసీ వేతన సిఫార్సులను బహిరంగ పర్చాలని, 01.01.16 నుంచి అధ్యాపకులందరికీ అమలు చేయాలని, 100 శాతం ఆర్థిక సహకారం కేంద్రమే భరించాలని, కళాశాలలో పనిచేస్తున్న పార్టుటైం, అతిథి, అడ్‌హక్, తాత్కాలిక అధ్యాపకులకు సర్వీసు కండీషన్లు, టైమ్‌స్కేల్ అమలు పర్చాలని, ఏపీఐ స్కోరు విధానాన్ని రద్దు పర్చాలని, తదితర డిమాండ్లతో నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని సంఘం నాయకులు టి.రాధాకృష్ణ, జీసీజీటీఏ జిల్లా నాయకులు ఎం. రమేష్‌కుమార్, సిహెచ్.కృష్ణకుమార్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.



నినాదాలు చేసి నిరసన తెలుపుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేసుకోవాలి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : ఎస్.కోట పట్టణంలో ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలో పుణ్యగిరి రోడ్డులో ఇళ్ల స్థలాల కోసం సర్వే నెంబరు 147లో సేకరించిన స్థలాన్ని ఆమె రెవెన్యూ, గృహనిర్మాణశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా సేకరించిన భూమి ఎంత, ఎంతమేర కోర్టు వివాదంలో ఉంది, ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించింది ఎంత, తదితర వివరాలడిగి తెలుసుకున్నారు. మొత్తం 42ఎకరాలు సేకరించడం జరిగిందని, ఇందులో 4.30ఎకరాలు భూమి కోర్టు వివాదంలో ఉందని, 4.66ఎకరాలకు సంబంధించి రైతులు పరిహారం తీసుకోకపోవడంతో కోర్టులో జమ చేశామన్నారు. ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు సుకురు రామలక్ష్మి, ఉపాధ్యక్షులు నానిగిరి రమణాజీ, సర్పంచి అంబటి లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, కార్యదర్శి రామసత్యం, ఆర్.చంద్రశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షులు బుగత వేంకటేశ్వర్రావు, మల్లేశ్వర్రావు, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, శ్రీనివాసరాజు, జగదీష్, కోటి, సూరప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట

దరఖాస్తులు ఇవ్వాలి

జామి, న్యూస్‌టుడే: అన్ని గ్రామాల్లో బలహీన వర్గాలకు చెందిన లబ్ధిదారులు ఈ నెల 23వ తేది బుధవారం సంబంధిత గ్రామ పంచాయతీల్లో ఇండ్ల స్థలాలకు దరఖాస్తులు చేసుకోవాలని జామి మండల తహసీల్దారు కె.ఆనందరావు మంగళవారం తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు స్వీకరణ కోసం సంబంధిత గ్రామవీఆర్వో, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయం 9 గంటల నుంచి అందుబాటులో ఉంటారని తెలిపారు.

కరాటేలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ

జామి, న్యూస్‌టుడే: జామి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభ కనబర్చి స్వర్ణ, కాంస్య పతకాలు సాధించారు. ఈ నెల 19, 20 తేదీల్లో విశాఖపట్నం రాజీవ్‌గాంధీ స్టేడియంలో రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్పు-2017 పోటీలు నిర్వహించారు. ఇందులో జామి గ్రామానికి చెందిన ఆశపు ప్రదీప్ (బంగారు పతకం), ఆశపు గౌతమ్‌ప్రణయ్, ఎస్.అజయ్‌కుమార్, ఎస్.బాలకృష్ణలు కాంస్య పతకాలను సాధించారు. వీరిని మంగళవారం జామి పోలీసుస్టేషను ఎస్.ఐ. ఎస్.రాజు, శిక్షకుడు లక్ష్మణరావు అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో ఎస్.ఐ. రాజు

పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసి పర్యావరణ పరిరక్షణలో మా వంతుగా భాగస్వామ్యం వహిస్తామని లక్కవరపుకోటలో ఉన్న వివేకానంద ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐ.ప్రసాద్, కరెస్పాండెంటు జామి మహేష్ తెలిపారు. పాఠశాల డైరెక్టరు బంగారు రామ్‌ప్రసాద్ సూచనలతో పాఠశాల ఆవరణలో ప్రత్యేకించి చెరువు మట్టిని తీసుకు వచ్చి వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నారు. రసాయనాలతో కూడిన విగ్రహాలను పూజలకు వినియోగించడం వల్ల వాతావరణం కలుషితం అవుతుందని, చెరువులలో నిమజ్జనం చేసినప్పుడు చేపలకు, వివిధ రకాల ప్రాణులకు హాని జరుగుతుందని చెప్పారు. బుధవారం గ్రామంలో ప్రజా చైతన్యాన్ని కోరకుంటూ ర్యాలీ నిర్వహించి తయారు చేసిన ప్రతిమలను పంపిణీ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ గమనించాలని, అవగాహనతో మెలిగి మట్టి విగ్రహాలను పూజలకు వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకారం అందించాలన్నారు.



వినాయక ప్రతిమలను తయారు చేయడంలో నిమగ్నమైన విద్యార్థులు

క్రీడా పరికరాల వితరణ

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలోని కేజీబీవీ పాఠశాలకు అప్పన్నపాలెం వద్ద పచ్చడ్ల తయారీ పరిశ్రమను నిర్వహిస్తున్న ఎస్.కొండలరావు సుమారు రూ.15 వేలు విలువచేసే క్రీడా పరికరాలు వితరణగా అందజేశారు. వీటిని పాఠశాల ప్రత్యేక అధికారి ప్రవీణ సమక్షంలో విద్యార్థులకు తుమ్మికాపల్లి పంచాయతీకి చెందిన పిల్లా అప్పలరాజు మంగళవారం అందజేశారు. పాఠశాలకు ఆట వస్తువులు సమకూర్చిన కొండలరావుకు, ఇందుకు సహకరించిన కొత్తవలస తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావుకు ప్రత్యేక అధికారిణి కృతజ్ఞతలు తెలిపారు.

ముఠా కార్మికుల సమ్మె యథాతథం

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలో సీఐటీయూ ఆధ్వర్యంలోని ముఠా కార్మికులు ఈనెల 16న చేపట్టిన సమ్మె యథావిధిగా కొనసాగుతుంది. వీరి డిమాండ్ల పరిష్కారానికి సోమవారం ఇరుపక్షాల నాయకులు మధ్య చర్చలు రెండు దఫాలు జరిగినా ఫలప్రదం కాలేదు. ముఠా కార్మికులు కోరుతున్న పీసు రేట్లు పెంపు, 2016 మే నుంచి కొత్త ఒప్పందాన్ని అమలుచేయాలన్న డిమాండ్లను పరిష్కరించే విషయంలో వర్తక సంఘం ససేమిరా అంటోంది. ముఠా కార్మికుల వైఖరితో విసుగెత్తిన వర్తక సంఘం దుకాణాలు మూసివేయడానికి సన్నద్ధం అవుతున్నాయి.

మొక్కలు నాటుదాం

వల్లంపూడి(వేపాడ), న్యూస్‌టుడే: వనాలు లేని లోటును తీర్చేందుకు మనమంతా మొక్కలు నాటుదాం అని మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మి మంగళవారం పేర్కొన్నారు. మండలంలోని వల్లంపూడి, గుడివాడ, పెదకృష్ణరాజపురం, కుంపల్లి గ్రామాలలో వెలుగు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు తప్పనిసరిగా నాటాలన్నారు. వాటి లోటును తీర్చాలంటే కచ్చితంగా మొక్కలను పెంచాలని సూచించారు. సంరక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని వెలుగు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శనాపతి తాతారావు, వేపాడ మాజీ సర్పంచి గుమ్మిడి భారతి, నిరుజోగి ముత్యాలనాయుడు, ఎమ్పీడీఓ వి.లక్ష్మి, వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ, సీసీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వల్లంపూడి చెరువు గట్టుపై మొక్కలు నాటుతున్న మండలాధ్యక్షురాలు తదితరులు

ముగిసిన ముత్యాలమ్మతల్లి జాతర

జామి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన జామిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాలమ్మ జాతర అంగరంగ వైభవంగా మంగళవారం ముగిసింది. జాతరలో భాగంగా సోమవారం అర్ధరాత్రి అమ్మవారిని ఆలయానికి తీసుకువెళ్లినప్పుడు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బిందెల డ్యాన్సు, తప్పెటగుళ్లు వివిధ డ్యాన్సుల నడుమ ఊరేగింపు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం వేషాలతో నిర్వహించిన బండ్ల వేషాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

వ్యాసరచన పోటీలు

సోంపురం(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని సోంపురం జడ్పీ ఉన్నత పాఠశాల చిన్నారులకు వినాయక విగ్రహాల తయారీపై వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎం.శంకరరావు మాట్లాడుతూ వినాయక విగ్రహాలకు రంగులు వినియోగం వల్ల కలిగే అనర్థాలు, మట్టి విగ్రహాల వల్ల ఏర్పడే ప్రయోజనాలపై పోటీ పెట్టడం జరిగిందన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు వినియోగించండి

కొత్తవలస, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మంజూరు చేసిన నిధులు వినియోగించి పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపరచాలని కొత్తవలస పీహెచ్‌సీ పరిధిలోని పంచాయతీల కార్యదర్శులు, ఏఎన్ఎంలను పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కనకాల శివ కోరారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఈ పీహెచ్‌సీ పరిధిలోని 14 పంచాయతీలకు రూ.10 వేలు చొప్పున శానిటేషన్ నిధులు మంజూరు చేశారని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం ఈ నిధులు డ్రా చేసి పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి ఖర్చు చేయాలని తెలిపారు. ఈ నిధులు ఖర్చు చేస్తేనే 2017-18 ఆర్థిక సంవత్సరం నిధులు విడుదల చేస్తారని అన్నారు. సర్పంచులు కల్పించుకుని శానిటేషన్ నిధులతో పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతి మహిళకు ఖాతా తప్పనిసరి కావాలి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ప్రతి మహిళకు బ్యాంకు ఖాతా తప్పనిసరి అని లక్కవరపుకోట ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజరు వి.సునీత తెలిపారు. మంగళవారం బ్యాంకు ఆవరణలో గ్రామైక్య సంఘ అధ్యక్షులు, చిన్న గ్రామశాఖలు నిర్వహిస్తున్న బ్యాంకు మిత్రలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామైక్య సంఘ అధ్యక్షులు తప్పనిసరిగా గ్రామంలో పొదుపు సంఘాలతో ప్రతి నెల సమావేశం నిర్వహించాలన్నారు. రుణాలు తీసుకోవడం, సక్రమంగా చెల్లించడం, దస్త్రాలు నిర్వహణ తీరు గురించి సమీక్ష తప్పనిసరిగా నిర్వహించుకోవాలని సూచించారు. బ్యాంకు క్షేత్రస్థాయి అధికారి కె.సతీష్‌కుమార్, అకౌంటెంట్ జి.కామేశ్వరి, నగదు అధికారులు బి.కోమలి, ఎం.సత్యం పలు సూచనలు చేశారు.



మాట్లాడుతున్న ఏపీజీవీబీ బ్యాంకు మేనేజరు సునీత

ప్రజారోగ్యాన్ని కాంక్షిస్తూ ర్యాలీ

గులివిందాడ(కొత్తవలస), న్యూస్‌టుడే: ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, సరైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవాలని తెలియజేస్తూ గులివిందాడలో మంగళవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కొత్తవలస పీహెచ్‌సీ ఆరోగ్య సహాయకులు జె.వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామం అంతా ర్యాలీ నిర్వహించారు. ఈ గ్రామంలో ఆరునెలల బాలుడు డెంగీ లక్షణాలతో విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న దృష్ట్యా ఆరోగ్య విషయాలపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయడానికి ఈ ర్యాలీ చేశారు.

ఇద్దరు మంత్రులను బర్తరఫ్ చేయాలి

శివరామరాజుపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: అధికార దర్పంతో కన్ను, మిన్ను కానకుండా దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ఆదినారాయణరెడ్డి, నారాయణలను మంత్రి పదవుల నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని దళిత ఉద్యమ నేత ఆతవ ఉదయభాస్కర్ డిమాండు చేశారు. మండలంలోని శివరామరాజుపేట అంబేడ్కర్ సామాజిక భవనం వద్ద పలువురు దళితులతో కలిసి ఆయన మంత్రుల అనుచిత వ్యాఖ్యలపై నిరసన తెలియజేశారు. అప్పారావు, రమణ, ప్రసాదు, ముత్యాలు, దేవ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకాలు

ధర్మవరం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: కొట్టాం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు వేసే కార్యక్రమానికి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ బి.శాంతకుమారి మంగళవారం ధర్మవరం ఆరో కేంద్రంలో శ్రీకారం చుట్టారు. 15 ఏళ్ల లోపు పిల్లలకు ఈ టీకాలు తప్పని సరిగా వేయించాలన్నారు. రెండు ప్రాణాంతక వ్యాధుల నివారణకు ఎంతగానో ఉపయోగ పడే ఈ టీకా గురించి విస్తృతస్థాయిలో కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్రచారం చేయాలన్నారు. సీహెచ్‌ఓ కె.వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈరోజు ధర్మవరం, సీతంపేట, సన్యాసయ్యపాలెం, ఎస్.కోట, కృష్ణాపురం, ముసిడిపల్లి, దొర్లపాలెం, బర్తాపురం, పోతనాపల్లి గ్రామాల్లోని కేంద్రాల్లో పిల్లలకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. ఏఎన్ఎం ఎరుకలమ్మ, కార్యకర్త రమణమ్మ పాల్గొన్నారు.

మార్గదర్శకాల ప్రకారం దస్త్రాలు నిర్వహించాలి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం ఉపాధి హామీ పథకంలో దస్త్రాలు నిర్వహణ తీరు ఉండాలని పథక సంచాలకులు(ఎఫ్‌పీసీ) కె.రామచంద్రరావు తెలిపారు. మంగళవారం ఆయన లక్కవరపుకోట వచ్చారు. పలు విషయాలు గురించి ఎంపీడీఓ జీవీ రమణమ్మతో చర్చించారు. అనంతరం ఉపాధి కార్యాలయానికి వచ్చి దస్త్రాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఏపీఓ విజయలక్ష్మి, ఈసీ యోగేష్‌తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దస్త్రాల నిర్వహణకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను ప్రవేశ పెట్టిందని తదనుగుణంగా ఉపాధి పనులకు సంబంధించిన దస్త్రాలు నిర్వహించాలన్నారు. ఉపాధి వేతనదారులకు చెల్లింపులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని చెప్పారు.

మిలియన్ మార్చ్ గోడపత్రిక ఆవిష్కరణ



మిలియన్ మార్చ్ గోడపత్రికను ఆవిష్కరించిన ఉపాధ్యాయులు

కంటకాపల్లి(కొత్తవలస), న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో ఏపీసీపీఎస్ఈఏ నిర్వహిస్తున్న 'మిలియన్ మార్చ్' కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను కంటకాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు. పాఠశాలలో నిర్వహించిన పాఠశాలల సముదాయ టెలికాన్ఫరెన్స్ సమావేశం విరామ సమయంలో పాఠశాల సముదాయం ఛైర్మన్ వల్లూరి అరుణకుమార్, ఏపీసీపీఎస్ఈఏ ప్రతినిధులు గోడపత్రికను ఆవిష్కరించారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగికి భద్రత లేకుండా పోతుందని, దీనిపై ఉద్యోగులు అందరూ సమిష్టిగా పోరాడాలని, మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మిలియన్ మార్చ్‌కు వచ్చే ఉద్యోగులు 9963184184, 9493311729 చరవాణుల్లో సంప్రదించాలని కోరారు.

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న ఉదయం 10 గంటలకు విజయవాడ నగరం తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి నిర్వహించ తలపెట్టిన 'శాంతియుత మిలియన్ మార్చ్'కి తరలిరావాలని కోరుతూ లక్కవరపుకోట మండల విద్యావనరుల కేంద్రం(ఎంఆర్సీ) వద్ద ఉపాధ్యాయులు ఐకాస ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. శాంతియుత మిలియన్ మార్చ్‌కి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరు కావాలని చెప్పారు. గోడపత్రిక ఆవిష్కరణలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరయ్యారు.

సాయితత్వ ప్రచారకులు రాక నేడు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: షిర్డీసాయి తత్వ ప్రచారకులు అమ్ముల సాంబశివరావు బుధవారం లక్కవరపుకోట వస్తున్నట్లు ఎల్.కోట సాయి ఆలయ నిర్వాహక ప్రతినిధి శ్రీనాదం భాస్కరరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు లక్కవరపుకోట చేరుకుంటారని ఆయన చెప్పారు. ఆయనతో పాటు మరో 19 మంది ఆధ్యాత్మిక గురువులు హాజరవుతారని తెలిపారు. లక్కవరపుకోట సీతారామాలయంలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. ఆధ్యాత్మికంగా ప్రజలను తీర్చిదిద్దడానికి సమాజంలో భక్తి భావాన్ని నెలకొల్పడానికి వస్తున్నట్లు చెప్పారు.

CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



REAL ESTATE

PLOT FOR SALE

VUDA Approved 311 చ॥గ॥ (40x70) 'తు/ఉ'న 40 రోడ్డు ఉన్న స్థలం. జమ్ముநారాయణపురం మున్సిపాల్టీలో, విశాఖనగర్ కాలనీ ఆనుకొని ఉన్న తిరుమల హౌసింగ్ కాలనీ నందు అమ్మకం కలదు. C: 9247458388.

శ్రీకాకుళం – వైజాగ్ రోడ్డు పైడిభీమవరం హైవే విష్ణుశ్రీ టౌన్‌షిప్ 50 ఎ॥ల్లో L.P. Delp.తో 150 బిట్స్ కలవు. రేటు: 4000/- మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. ✆ 9963778171.

JOBS

Urgent Requirement Freelance Recruiter/ PRO, Councillor (M/F) Freshers/ Exp Sal: Negotiable Ph: 0891-6663311, 90022 95995.

MBBS డాక్టర్ కావలెను. శ్రీకాకుళం జిల్లాలో మిషనరీ హాస్పిటల్‌లో పని చేయుటకు డాక్టర్ అర్జెంటుగా కావలెను. సం॥ 9440370558.

BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యేవి కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 97039 43094.

1 Gram Gold Jewellery Wholesale ఫ్యాన్సీ వ్యాపారస్తులకు శుభవార్త గ్యారంటీడ్ CZ(AD) Jewellery with Advanced Micro Gold Plated ఐటమ్స్‌కు ఇండియాలోనే అందరికంటే క్వాలిటీతో అతి తక్కువ ధరకు సప్లై చేయబడును. మీకు కావలసిన Designer Itemsను ఆర్డరుపై తయారు చేసి ఇవ్వబడును. Subhadra Designers, MVP Colony, VSKP-17. ✆ 8374541886 / 9177745425.

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)


BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

శ్రీ శ్రీనివాస సెప్టిక్లీన్ మీ సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్ కొరకు అతి తక్కువ ధరలలో తక్కువ సమయంలో హైటెక్ లోడర్‌తో క్లీన్ చేయబడును. Ph: 9348255859, 9705112247.

HEALTH CARE









WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PROFESSIONAL SERVICES

ASTROLOGY

పాండురంగ జ్యోతిష్యులు, యమ్. తుకారాం శాస్త్రిగారు. స్త్రీ, పురుష గుప్త సమస్యలు, దాంపత్య, ఉద్యోగ, వివాహ, ఎటువంటి సమస్యకైనా ఫోన్ ద్వారా పరిష్కారం. ముంబై. 08828348324.

REAL ESTATE

ఇళ్ళు, ఫ్లాట్లు, స్థలాలు, పొలాలు స్థిరాస్థులు వెంటనే కొనబడును & లేదా వాటిపై వెంటనే లోన్స్ ఇవ్వబడును. బ్యాంకులోవున్నా కొనబడును/ ఇవ్వబడును. నో బ్రోకర్స్ ✆ 7730908353.

FLAT FOR SALE

1075 sq.ft 2 B/R Flat with Car Parking, 1st Floor in S.S. Towers Near 100ft Ring Road, Vuda Colony, Babametta, VZM. C: 9247458388, 8919336738.

LAND FOR SALE

గజపతినగరం మండలం మరుపల్లిలో 15 సెంట్లు 8 మామిడి చెట్లుతో 30 అ॥ల రస్తా కలిగిన N/E కార్నర్ వ్యవసాయ మెట్టు భూమి అమ్మకంనకు కలదు. సంప్రదించండి. 9666927007.

PLOT FOR SALE

VUDA LP No 69/2017 Plots For Sale at Kothavalasa Near Gold Star Junction with all Facilities Located Near by Cell: 8500940613.

స్థిరాస్థి సిద్ధిరస్తు... వైజాగ్ to విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ with L.P. నెం./ బ్యాంక్ లోన్ ఇండ్ల స్థలములు LIG, MIG, HIG & విల్లాస్. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఈ వారం మాత్రమే. ✆ 8978445498.

వసుంధర ఎస్టేట్ VZM గొట్లాంలో ప్రపోజ్డ్ సెంచూరియన్ యూనివర్శిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5Lకే EMI సదు॥ ✆ 9494518797.

విజయనగరం గంటస్థంభంకు 3 కి॥మీ॥ సమీపంలో ఉడా అప్రూవ్డ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి: 09666622012.

విజయనగరంలో ఉడా గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండివిడ్యువల్ మరియు డూప్లెక్స్ ఇల్లు అమ్మకంనకు కలదు. 2 BHK Starts From 18.99 Lakh 90, 167, 200 ఖాళీస్థలం కలవు. Cont: 9704106467, 9542653111.

JOBS

బొమ్మన ఎక్స్‌ప్రెస్ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు సేల్స్‌మేన్, గర్ల్స్, హెల్పర్స్, సెక్యూరిటీగార్డ్స్ కావలెను. పాతబొమ్మన ఎదురుగా, మేడపైన, M.G.రోడ్, VZM.

అర్జంటుగా కావలెను: పవర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు B.Tech & dip, ITI (ఆల్‌బ్రాంచెస్), సేఫ్టీ, B.Sc, కెమిస్ట్రీ, ప్రొడక్షన్. జీ:- 10-40 వేలు. ✆ 90599 51150, 79935 03039.

ఉద్యోగ మేళ VZM, SKLM లో ఉద్యోగాలు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు. తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. 9010420209.

విజయవాడలో ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు గార్డ్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్, Ex. సర్వీస్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 83743 79642, 88868 26666.

అపర్ణ టైర్స్ కార్ వీల్ ఎలైన్‌మెంట్ నేర్పించి స్టైఫండ్ ఇవ్వబడును. కారు టైర్లు విప్పటంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. వయస్సు 18-26 Y, 10th పాస్/ఫెయిల్. 8121666740, 8008868971.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్‌చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

ఫైనాన్స్ కంపెనీలలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7097123016, 7097723016.

Regd. D.Pharmacy Certificate కావలెను. S. కోటలో మెడికల్ షాప్ కొరకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెంబర్‌కు కాల్ చేయండి. 9849279848, 7382960962.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

AP ఇండస్ట్రియల్ జిల్లాలవారీగా ఉద్యోగాలు బి.టెక్ (ME, EEE) డిప్లొమా ఐటిఐ ఆల్ 10th, ఇంటర్, డిగ్రీ. వ: 30 లోపు, జీ: 10 to 15 వేలు, రూ+ భో. సౌకర్యం. అర్హతకల్గినవారు మీ పూర్తి అడ్రస్‌ను SMS మాత్రమే చేయగలరు. ✆ 98483 48684.

మన జిల్లాలోని లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ఇన్‌ఛార్జిస్ ITI వారు కావలెను. జీతం 16 వేలు, O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సెల్: 9618961130.

ధర్మాన మోటార్స్ Ape షోరూం VZM Dt, SKLM Dtలో పనిచేయుటకు సర్వీస్ మేనేజర్స్/ వర్క్ మేనేజర్స్-3 Posts. జీతం 10 వేలు to 12 వేలు. Q: DAE/DME. Ex. 3 Yrs (Automobiles) Cont: 9912318230.

PR గ్రూప్‌కి 9th, 10th, ఇంటర్ చదివిన 25 సం॥లోపు యువకులు, సూ॥వైజర్స్, మేనేజర్స్‌గా కావలెను. జీ॥ ట్రైనింగ్‌లో 9 వేలు, భోజనం + రూం ఫ్రీ. ప॥గో॥ జిల్లా సంప్ర॥ 96428 56051.

శ్రీ శ్రీనివాస రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ చేర్పించుటకు మార్కెటింగ్ ఆఫీసర్స్ కావలెను. అర్హత: ఇంటర్, స్త్రీ/పు॥లు సాయి గౌతమ్ స్కూల్ ప్రక్కన, గజపతినగరం. 9666927007.

10th, ఇంటర్ (P/F) కలిగిన (APEX) REGD Co.లో జాబ్స్ కలవు. వ: 28 సం॥లలోపు, వేతనం 8,500-15000/- ఫీజ్‌లేదు. రూమ్ ఫ్రీ ✆ 94913 22238.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కంపెనీలు & షాపింగ్‌మాల్స్ నందు పనికొరకు "సెక్యూరిటిగార్డ్సు" 10th పాస్. జీతం: 12000, 20000 రూము భోజనం కలదు. Ph: 7095309700.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పనికిరానివి 143 బోర్లు... ... అయినా ప్రమాదం లేదు...



- ఉమ్మడివరం నేపథ్యంలో జిల్లాలో గుర్తించిన బోర్లు
- పైకప్పులుండడంతో ప్రమాదం కావని నివేదిక

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా ఉమ్మడివరంలో బోరుబావిలో చంద్రశేఖర్ అనే బాలుడు పడిపోయిన ఘటన నేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి ప్రమాదకర బోర్లను గుర్తించాలని ఆదేశించింది. ఒక వేళ ఉంటే వాటిపై కప్పులుండాలని సూచించింది. ఈ నేపథ్యంలో జిల్లాలో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లావ్యాప్తంగా బోర్లను గుర్తించారు. పైకప్పులు ఉండడంతో ప్రమాదరకం కాదని నిర్ధారించారు. ప్రభుత్వానికి నివేదించారు. ఆయా బోర్లు కలుషితం కావడంతో తాగునీటికి పనికిరావని నిర్ధారించారు. ఆయా బోర్లలో నీటిని తాగొద్దంటూ గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులు హెచ్చరికలు జారీచేశారు.

మండలం	కలుషితమైన బోర్లు సంఖ్య
భోగాపురంలో	15
దత్తిరాజేరు	01
గజపతినగరం	08
గంట్యాడ	07
గరుగుబిల్లి	07
జి.ఎల్‌పురం	03
జియ్యమ్మవలస	09
కొమరాడ	10
కురుపాం	02
ఎల్.కోట	08
మక్కువ	02
మెంటాడ	02
నెల్లిమర్ల	06
పాచిపెంట	13
సీతానగరం	12

జిల్లాలో పలుచోట్ల బోర్లు తాగునీటికి నిరుపయోగమయ్యాయి. రసాయనాలు, బ్యాక్టీరియా వంటి కారణాలతో బోర్లు కలుషితమైనట్లు అధికారులు ధ్రువీకరిస్తున్నారు. చీపురుపల్లి మండలం గుణిదాం గ్రామంలో బోరు బావి నుంచి బురదనీరు రావడంపై గ్రామస్తులంతా సోమవారం ప్రజాదర్బారుకు వచ్చి ఫిర్యాదు చేశారు. జిల్లావ్యాప్తంగా 16 మండలాల్లో 146 బోర్లలో ఇలా నీరు తాగేందుకు పనికిరావని ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు.

తీరప్రాంతంలో అధికం

జిల్లాలో తాగునీరు కలుషితమైన బోర్లు పూసపాటిరేగలో అధికంగా ఉన్నాయి. ఇక్కడ 35 బోర్లు ఇలా ఉన్నట్లు గుర్తించారు. సముద్రతీరంలో ఉండడంతో వర్షాలతో సముద్రపు నీరు చొచ్చుకుని రావడంతో నీరు కలుషితమై తాగేందుకు పనికిరాదని నిర్ధారించారు. తరువాత భోగాపురం, పాచిపెంట, సీతానగరం, కొమరాడలలో ఉన్నాయి. బహిరంగ మలవిసర్జన, బోర్లు వద్ద ప్లాట్‌ఫాంలు పగుళ్లు, నీటినిల్వతో బ్యాక్టీరియా వ్యాప్తిచెందేందుకు దారితీసినట్లు పరిశీలనలో వెల్లడైంది.

కారణాలివే...

- డ్రైబోర్లు (ఎండిపోవడం)
- వేసిన బోర్లు పూర్తిగా వాడకుండా వదిలివేయడం
- బోర్లు వేసేటపుడు సరిగా పడకపోవడం
- బ్యాక్టీరియా, రసాయనాలు చేరడం

పరిసరాల కలుషిత ప్రభావం

డ్రైబోర్లులో నీరు లేకపోవడంతో పూర్తిగా మూసేయాల్సి ఉంటుంది. కొన్నిచోట్ల బోర్లు ఫెయిల్ అయ్యాయి. బ్యాక్టీరియా, రసాయనాలతో నీరు కలుషితమైనట్లు నీటి పరీక్షల ద్వారా గుర్తించాం. నీటిని తాగకూడదని సూచించాం. పరిసరాల కలుషితం, పంటలకు రసాయనిక ఎరువులు, పారిశ్రామిక కాలుష్యం వల్ల ఇటువంటి పరిస్థితి ఏర్పడింది.

– గాయత్రిదేవి, ఈఈ గ్రామీణనీటిసరఫరా విభాగం

ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: నవజాత శిశువులు తారుమారు చేసిన పీవీఆర్ ఆసుపత్రి యాజమాన్యానికి వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆదివారం మధ్యాహ్నం బి. మాధురి, బి. అపర్ణలక్ష్మి అనే ఇరువురు గర్భిణులు శస్త్రచికిత్స చేశారు. ఇద్దరికి ఆడ పిల్లలు పుట్టారు. అయితే ఒకరి పాపను మరోకరికి ఇచ్చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఇందులో ఒక బాధితురాలు భర్త ఇజ్రాయెల్ దేశం నుంచే నేరుగా ప్రధానమంత్రి కార్యాలయానికి, కేంద్ర స్త్రీ,శిశు సంక్షేమ మంత్రికి, రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ కమిషనర్‌కు, కలెక్టర్, ఎస్పీ, వైద్య,ఆరోగ్య శాఖ అధికారులకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇదే ఘటనలో ఉన్న మరో బాధిత కుటుంబ సభ్యులు కలెక్టరేట్ గ్రీవెన్స్‌ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వివేక్ యాదవ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సాయంత్రం విచారణ జరిపిన డీఎంహెచ్‌వో పద్మజకు పిల్లలు తారుమారైనట్లు గుర్తించారు. పిల్లలకు డీఎన్‌ఏ పరీక్షలు జరిపి తల్లిదండ్రులకు అప్పగిస్తామని యాజమాన్యం వివరణ ఇచ్చింది. ఆసుపత్రి నిర్వాహకులపై నిర్లక్ష్యంపై మంగళవారం రాత్రి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

పోలీసులకు సాంకేతికపరమైన శిక్షణ అవసరం



ఫైరింగ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజు

సారిపల్లి(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: కొత్తకొత్త నేరాలు పుట్టుకొస్తున్నందున పోలీసులు సాంకేతికపరమైన శిక్షణ అలవర్చుకోవలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన నెల్లిమర్ల మండలం సారిపల్లి పారిశ్రామికవాడ వద్ద ఫైరింగ్ రేంజ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా 15 ఎకరాల్లో ఫైరింగ్ రేంజ్‌కు స్థలం కేటాయించామన్నారు. కార్యక్రమంలో ఎస్పీ పాలరాజు, పీటీసీ ప్రిన్సిపల్ రాజా శిఖామణి, వైస్ ప్రిన్సిపల్ సత్తిరాజ్, పీటీసీ సీఐ వెంకటప్పారావు, తహసీల్దార్ కె. చిన్నారావు, ఆర్ఐ కె. సురేష్‌కుమార్, సర్వేయర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలింత మృతిపై దర్యాప్తు

కురుపాం, న్యూస్‌టుడే: కురుపాం మండలం గుమ్మిడిగూడ పంచాయతీ దండుసూర గ్రామానికి చెందిన బాలింత బి. అనసూయ జులై 24న కురుపాం సామాజిక ఆసుపత్రిలో మృతి చెందింది. దీనిపై మంగళవారం ఆసుపత్రిలో ఏజేసీ-2 ఆధ్వర్యంలో అధికారుల బృందం విచారణ చేపట్టింది. మృతురాలి భర్త కృష్ణ, ఆశా కార్యకర్త, ఏఎన్ఎం, 108 సిబ్బంది, వైద్యాధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. నివేదికను కలెక్టర్‌కు అందించనున్నట్లు ఏజెసీ-2 నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ పద్మజ, డీసీహెచ్‌ఎస్ ఉషశ్రీ, పార్వతీపురం ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగభూషణరావు, వైద్యులు శ్రీకాంత్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి భర్త కృష్ణను విచారిస్తున్న ఏజేసీ నాగేశ్వరరావు



విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యబృందం

రక్తహీనత.. నిర్ధరణ సాగతీత

● చికెన్‌సెల్ ఎనిమీయాపై శీతకన్ను.. ● హెచ్చరించినా గుర్తింపులో వెనుకడుగు

న్యూస్‌టుడే, పార్వతీపురం

అదో ప్రాణాంతక రక్తహీనత. రక్తం ఉన్నట్లే ఉండి.. ఒక్కసారిగా రక్తకణాలు సంఖ్య పడిపోతుంది. ఎర్రరక్తకణాలు ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుంది. ఎప్పటికప్పుడు రక్తమార్పిడి చేయిస్తే తప్ప ప్రాణం నిలవడం కష్టం. కొంత వయసు వచ్చే వరకు అసలు ప్రాణంతో బతికిబట్టకట్టగలగడం అనుమానమే. అదే చికెన్‌సెల్ ఎనిమీయా. ఎవరికైనా సంక్రమించినం దంటే.. ఎంతో జాగ్రత్తగా, సున్నితంగా చూసుకోవాల్సిందే. గిరిజనప్రాంతంలో ఈతరహా రక్తహీనత రుగ్మత వేధిస్తోందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ వద్ద లెక్కలు ఉన్నాయి. అందుకే ప్రతీఏటా చికెన్‌సెల్ ఎనిమీయా వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు రక్తపరీక్షలు నిర్వహిస్తుంది. ఇది ఏమంత ఫలితాన్ని ఇవ్వడంలేదు. అసలు పరీక్షలు చేయకుండా కేవలం రక్తహీనతను గుర్తించి వదిలేస్తున్నారు. ఫలితంగా చికెన్‌సెల్ ఎనిమీయా ఆనుపానులు వైద్యఆరోగ్యశాఖకు తెలియని పరిస్థితి నెలకొంది.


ఈ ఏడాది పరీక్షలు చేశారంతే..: ఈ ఏడాది వైద్యఆరోగ్యశాఖ జిల్లాలో చికెన్‌సెల్ ఎనిమీయా వ్యాధిగ్రస్తులనుఉ గురించేందుకు సర్వే నిర్వహించింది. గత నెల 18 నాటికి.. జిల్లాలో గిరిజనసంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న 13వేల పైచిలుకు విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో హిమోగ్లోబిన్ 7పాయింట్లు కంటే తక్కువ ఉన్న వారు చికెన్‌సెల్ ఎనిమీయా వ్యాధికి గురయ్యే అవకాశం ఉందని గుర్తించి, ఆ సమాచారాన్ని వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు పంపిస్తారు. ఇది ఏటా జరుతున్న తంతే. గత ఏడాది ఆరుగురు విద్యార్థులకు చికెన్‌సెల్ఎనిమీయా ఉన్నట్లు గుర్తించారు. వీరికి ఏం వైద్యసాయం అందించారనేది ఎవరికీ తెలియని పరిస్థితి .అందువల్ల ఈ వ్యాధి సోకిన వారు ఎంతమంది ఉన్నారు? వారి పరిస్థితి ఏమిటనే సమచారం ఎవరి వద్ద ఉండడంలేదు.

అసలు పరీక్ష చేయడంలేదు : చికెన్‌సెల్ ఎనిమీయాను కేవలం హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి నిర్ధారించడం సరికాదని వైద్యులు చెబుతున్నారు. 14 పాయింట్లు హెచ్‌బీ ఉన్నా వారికైనా ఈ వ్యాధి ఉండే అవకాశం ఉందని అంటున్నారు. దీనికి అసలు నిర్ధారణ పరీక్ష చేయకుండా సరిపుచ్చడం వల్ల ప్రయోజనం లేక పోగా ప్రమాదం ఎక్కువగా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈవ్యాధిని నిర్ధారించేందుకు 'ఎలక్ట్రో ఫ్లోరిసిస్' పరీక్షను నిర్వహించాలి. ఈ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు ఇప్పటివరకు గిరిజనప్రాంతంలో చేయలేదు. ఇక్కడ చికెన్‌సెల్ ఎనిమీయా వ్యాధి ఎక్కువగా ఉందని తెలిసి, అసలు పరీక్షలు అందుబాటులోకి తీసుకురాకపోవడం గమనార్హం. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని మహారాజా ఆసుపత్రిలో 'మెడాల్' ల్యాబ్‌లో ఎలక్ట్రో ఫ్లోరోసిస్ పరీక్షను నిర్వహిస్తున్నారు. పార్వతీపురంలోనూ ఈ వ్యాధి వైద్యపరీక్షలు అందుబాటులోకి తీసుకురాలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఉన్నతస్థాయిలో సంప్రదింపులు..: పార్వతీపురం ఐటీడీఏ పీవో లక్ష్మీశతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ విషయమై చర్చించారని ఉపజిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.ఎం.వి. రవికుమార్‌రెడ్డి చెప్పారు. పార్వతీపురంలో మెడాల్ నిర్వహించే వైద్య పరీక్షల్లో ఎలక్ట్రో ఫ్లోరిసిస్‌ను కూడా చేర్చాల్సిందిగా పీవో ద్వారా ఉన్నతస్థాయిలో సంప్రదింపులు జరిపే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇవి ఫలప్రదమైతే.. గిరిజన ప్రాంతానికి మంచి అవకాశం దక్కినట్లవుతుందన్నారు. పార్వతీపురం ప్రాంతీయ ఆసుపత్రిలో ఎలక్ట్రో ఫ్లోరిసిస్ వైద్యపరీక్షలు అందుబాటులోకి తీసుకురావాలని ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లాలో నీరు-ప్రగతి పనులు మందగించాయి. గత కొన్ని నెలలుగా చేపట్టిన పనులకు బిల్లులు లేకపోవడంతో పనులు పూర్తి చేసేందుకు ముందుకు రావడం లేదు. రూ.9 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఈ పనులన్నీ దాదాపుగా జన్మభూమి కమిటీలు, ఆయకట్టు సంఘాల సభ్యులు చేపడుతున్నారు. ఈపథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నా ఆశించిన స్థాయిలో ముందుకు వెళ్లడం లేదు.దీంతో కొన్ని పథకాల నుంచి ప్రస్తుత ఖరీఫ్‌లో సాగునీరు అందని పరిస్థితులు నెలకొన్నాయి.

– బొబ్బిలి, న్యూస్‌టుడే



నీరు-ప్రగతిలో చేపట్టిన సురాపాడు కాలువ తవ్వకం పనులు

బిల్లులు లేవు.. పనులు కావు

● పడకేసిన నీరు - ప్రగతి ● చెల్లించాల్సింది రూ.9కోట్లు

పనులు ప్రారంభించి మూడునెలలు అవుతున్నా సంబంధిత బిల్లులు మాత్రం ఇంతవరకు చెల్లించలేదు. రూ.9 కోట్ల మేరకు చేసిన పనులకు చెల్లించాల్సి ఉంది. పూర్తయిన వెంటనే బిల్లులు ఇస్తామని అధికారులు చెప్పడంతో కమిటీ సభ్యులు కొన్ని పనులు చేపట్టారు. సకాలంలో ఇవ్వకపోవడంతో మిగిలినవి చేపట్టకుండా తాత్సారం చేస్తున్నారు. కాలువల్లో తూములు, చప్టాల మరమ్మతులు చేపట్టలేదు. దీంతో పిల్ల కాలువలకు నీరు వెళ్లక పంటపొలాలు ఎండిపోతున్నాయి.. ఇలా అన్నదాతలకు అన్యాయం జరుగుతోంది. జలాశయాల పరిధిలోని ప్రధాన కాలువల్లో కూడా సమస్యలు ఉన్నాయి.



పెద్దగెడ్డ ఎడమకాలువ తూముల నిర్మాణానికి నిధులు మంజూరైనా చేపట్టని పనులు

మంజూరు భళా...పూర్తిచేయలేక డీలా

నీరు-ప్రగతిలో మంజూరైన పనుల సంఖ్య ఎక్కువగానే ఉంది. పూర్తిచేసినవి అంతంతమాత్రంగానే ఉన్నాయి. 2017-18లో నేటి వరకు జరిగిన పనుల ప్రగతిని చూస్తే..

పనులు	మంజూరు సంఖ్య	పూర్తయినవి
సాగునీటిచెరువుల మరమ్మతులు	77	6
చెక్‌డ్యాంలు	271	61
గొలుసుకట్టచెరువులు	193	116
తూములు, చప్టాల నిర్మాణం	208	91
షట్టర్ల ఏర్పాటు	4	4

ప్రభుత్వానికి నివేదించాం: నీరు-ప్రగతిలో చేసిన పనులకు నిధులు రాక ఇంతవరకు బిల్లులు చెల్లించలేదు. ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం. పనుల వారీ బిల్లుల వివరాలు సమగ్రంగా పంపాం. వారి ఖాతాలకు బిల్లులు పడాల్సి ఉంది. జాప్యం కారణంగా పనులు చేపట్టేందుకు కొంతమంది ముందుకు రావడం లేదు. అయినప్పటికీ పూర్తిచేయాలని ఒత్తిడి తెస్తున్నాం.

– జి.వి.రమణ, ఈఈ, జలవనరులశాఖ

కార్యశాలలకు హాజరుతో నైపుణ్యాల మెరుగు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మెటలర్జికల్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జేఎన్‌టీయూ విజయనగరం ప్రాంగణం ప్రధానాచార్యులు వి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం జేఎన్‌టీయూలో మెటలర్జి విభాగం ఆధ్వర్యంలో 'ఫెర్రో అల్లాయిస్‌లో నూతన పరిజ్ఞానం'పై నిర్వహించిన ఒక రోజు అంతర్జాతీయ సదస్సులో మాట్లాడారు. ఈ విభాగంలో అపార ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. విద్యార్థులు తరచూ కార్యశాలలకు హాజరుకావడంతో నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ఉప ప్రధానాచార్యులు జి.స్వామినాయుడు మాట్లాడుతూ కొత్త ఉత్పత్తులు, వివిధ రకాలైన ఉత్పత్తుల తయారీకి నూతన పరిజ్ఞానం దోహదపడుతుందన్నారు. పరిశోధనలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు దృష్టిసారించాలన్నారు. నూతన పరిజ్ఞానాన్ని ఉక్కు, కొత్త వస్తువల ఉత్పాదనలో ఉపయోగిస్తారన్నారు. కార్యశాల సమన్వయాధికారిగా ఎస్.కె.కరీముల్లా వ్యవహరించారు. ఫ్యాకల్టీ సి.హెచ్.సాంబశివరావు, పి.సాయిమణి, కె.వి.నాయుడు, పి.గణేష్ ప్రసంగించారు.సదస్సుకు వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న శ్రీనివాసులు

పది రోజుల్లో అంతరాయాలు లేని విద్యుత్తు సరఫరా

విద్యుత్తుశాఖ పర్యవేక్షక ఇంజినీరు గంగాధర్

గజపతినగరం న్యూస్‌టుడే: సరఫరాలో అంతరాయాలు లేకుండా చేసి పది రోజుల్లో నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్తుశాఖ పర్యవేక్షక ఇంజినీరు ఎన్.గంగాధర్ అన్నారు. గజపతినగరం ఏడీఈ కార్యాలయం పర్యవేక్షణకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. 20 రోజులుగా విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు నిర్మాణాల విభాగంతో కలిసి తమ సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు. విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఉన్న ఫీడర్లను సరిచేసేందుకు బస్‌బేస్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటి వల్ల అన్ని ఫీడర్లకు సరఫరా సక్రమంగా అందించేందుకు ఉపయోగపడతాయని అన్నారు. 132, 223 ఉపకేంద్రాలను, వాటి లైన్లను సరిచేస్తూ, సరఫరా సక్రమంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పది రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో పంచాయతీల నుంచి వీధిదీపాలకు రూ.21.2 కోట్ల బకాయిలు ఉన్నాయని, వాటిని చెల్లించాలని మండల ఈఓపీఆర్‌డీలకు తెలియజేశామని, చెల్లించని పంచాయతీలకు సరఫరా నిలిపివేస్తామని అన్నారు. జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో ఎల్ఈడీ బల్బులు మార్పిడి కేంద్రాలు ఉన్నాయని, వాటిలో మరమ్మతుకు గురైన దీపాలు మార్చుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ జలసిరి బోర్లకు సంబంధించి సౌర కనెక్షన్లు ఇస్తున్నామని, కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవమన్నారు. రైతులు, ఉపాధిహామీ, నెడ్‌క్యాప్, ఏపీఈపీడీసీఎల్ సమ్మిళితంగా నిధులు ఏర్పాటు చేస్తుందని, వీటితో పాటు ఏజెన్సీలను కార్పొరేట్ కార్యాలయం స్థాయిలో ఎంపికచేయడం వంటి సమస్యల వల్ల కాస్త జాప్యం జరిగినప్పటికీ, రైతుకు నెలరోజుల్లో కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ కుటుంబాలై, ప్రస్తుతం 75 యూనిట్లలోపు వినియోగిస్తున్న వారికి ఉచింతంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ విద్యుద్దీకరణ, గ్రామీణ విద్యుద్దీకరణ అభివృద్ధి పథకంలో అన్ని గ్రామాలకు, ప్రాంతాలకు లైన్లు వేయడం, ట్రాన్సుఫార్మర్లు ఏర్పాటు చేయడం వంటి పనులు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఏడీఈ రఘు పాల్గొన్నారు.



పాఠశాలలకు వంటగ్యాస్ పంపిణీకి చర్యలు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వంటగ్యాస్ పంపిణీకి ఆమోదం తెలపడం జరిగిందని జిల్లా పౌరసరఫరా అధికారి జె.శాంతకుమారి తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ 2700 ప్రభుత్వ పాఠశాలలకు వాయు కలుషిత నివారణ చర్యల్లో భాగంగా వంటగ్యాస్‌ను పంపిణీ చేసేందుకు జేసీ లఠ్కర్ ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. గ్యాస్‌యూనిట్ మొత్తం ఖరీదు వివరాలను గ్యాస్ ఏజెన్సీలకు విడుదల ఉత్తర్వులను పంపించామన్నారు. చౌకధరల దుకాణాల్లోని డైనమిక్ కీ రిజిస్టరులో లక్షా87వేల కార్డుల వరుస క్రమ సంఖ్యలకు ఆధార్, చరవాణి నంబర్లు జతపరిచాలని ఆదేశించగా కేవలం 87వేలు కార్డులు మాత్రమే అనుసంధానం జరిగిందన్నారు.

పట్టుదల, కృషి ఉంటే అనుకున్నది సాధించడానికి సమస్యలు అడ్డురావని వెంకటరమణపేట ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నిరూపిస్తున్నారు. క్రీడా మైదానం అంటూ లేక పోయిన, సౌకర్యాలు అంతంత మాత్రమే అయినా క్రీడా రంగంలో తమ సత్తా చాటుతున్నారు. రాష్ట్రస్థాయిలో 78 మంది, జాతీయ స్థాయిలో ఇద్దరు ఆటల పోటీలలో గుర్తింపు పొంది పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తెచ్చారు.

– వెంకటరమణపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే



హ్యాండ్‌బాల్ శిక్షణ పొందుతున్న బాలురు

అంతమందీ రాణించారు

- క్రీడల్లో సత్తా చాటుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
- ఒకే పాఠశాల నుంచి 78 మందికి రాష్ట్రస్థాయి గుర్తింపు
- జాతీయ స్థాయి పోటీలకు ఇద్దరు

☛ క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందనే నమ్మకంతో ఏడు, ఎనిమిది తరగతులు చదువుతున్న **వెంకటరమణపేట ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు** ఆటలపై ఆసక్తిని పెంచుకుంటున్నారు. ఈ పాఠశాలకు సంబంధించి హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, బాల్‌బ్యాడ్మింటన్, కబడ్డీ, టెన్నీ కాయిట్ క్రీడలలో చక్కటి ప్రతిభ చూపిస్తున్నారు. పైకా, గ్రిక్, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఆటలాడిన వారు ఉన్నారు.



☛ **ఈ అబ్బాయి పేరు కొట్యాడ గణశ్యామ్** ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. తండ్రి శ్రీను రైల్వే, తల్లి భూ లక్ష్మి కూలీ పనులు, కుట్టు పనులు చేస్తూ పిల్లలను చదివిస్తున్నారు. అయిదో తరగతి నుంచి ఇదే పాఠశాలలో చదువుతున్నాడు. గతేడాది వేపాడలో జిల్లా స్థాయి గ్రిక్ పోటీలు నిర్వహించారు. హ్యాండ్‌బాల్ పోటీలలో ద్వితీయ స్థానం పొందాడు. విశాఖలో జరిగిన హ్యాండ్‌బాల్ ఇంటర్‌జోన్ టోర్నమెంటులో పాల్గొన్నాడు. విజయనగరంలో జరిగిన అంబేద్కర్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాల్లో జిల్లా తరపున ఆడి రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి పొందాడు. ఈ ఏడాది విశాఖలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడు. క్రీడల్లో రాణిస్తూనే భవిష్యత్తులో ఇంజినీరు కావాలని ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.



☛ **ఈ అబ్బాయి పేరు వంగల హర్షవర్ధన్...** ఎనిమిదోతరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు ఈశ్వరమ్మ, బంగారుబాబులు వ్యవసాయ కూలీలు. హ్యాండ్‌బాల్ క్రీడలో మంచి ప్రావీణ్యం సంపాదించాడు. పరుగుపందెంలో 400 మీటర్ల పరుగులో జిల్లా స్థాయిలో గతేడాది తృతీయ బహుమతి పొందాడు. వేపాడలో జరిగిన జిల్లా గ్రిక్ పోటీలలో హ్యాండ్‌బాల్ ఆటలో తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. గతేడాది హ్యాండ్‌బాల్ ఇంటర్‌జోన్ టోర్నీలో పాల్గొన్నాడు. రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో తృతీయ బహుమతి లభించింది. ఈ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నాడు. పాఠశాల క్రీడా మైదానం బాగు చేయడం, క్రీడా సామగ్రి సమకూర్చడంలో దాతలు సహకరించాలని అభ్యర్థిస్తున్నాడు.



☛ **ఈ అబ్బాయి పేరు ఎర్రాప్రగడ వేణు.** ఎనిమిదోతరగతి చదువుతున్నాడు. తండ్రి లేడు. తల్లి చంద్రమ్మ వ్యవసాయ కూలీ. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నాడు. విశాఖలో జరిగిన బాస్కెట్‌బాల్ ఇంటర్‌జోన్ టోర్నీలో పాల్గొన్నాడు. గతేడాది గ్రిక్ పోటీలలో జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో ద్వితీయ స్థానం దక్కించుకున్నాడు. రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ అండర్-14 బాలుర విభాగంలో పోటీలకు ఎంపికయ్యాడు. భవిష్యత్తులో రక్షణ శాఖలో ఉద్యోగం చేయాలని ఉందంటున్నాడు. పాఠశాల క్రీడా మైదానం బాగుంటే ఇంకా మంచి క్రీడాకారులు తయారయ్యే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశాడు.



☛ **ఈ అమ్మాయి పేరు కనిశెట్టి రేవతి**. ఎనిమిదో తరగతి చదువుతోంది. సీనియర్ల స్ఫూర్తితో ఆటలపై ఆసక్తి పెంచుకుంది. హ్యాండ్‌బాల్ అండర్-14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. తండ్రి శ్రీనివాస్ లారీ డ్రైవరు. తల్లి రామలక్ష్మి కూలీ పనులు చేస్తోంది. మండల, జిల్లా స్థాయిలలో పలు బహుమతులు గెలుచుకుంది. భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటోంది. క్రీడా మైదానం బాగోలేదని దీంతో ఆటలకు ఇబ్బంది అవుతోందనే అభిప్రాయం వ్యక్తం చేస్తోంది.



రెండేళ్లలో మంచి క్రీడాకారులు: క్రీడామైదానం బాగోలేని మాట వాస్తవమే. ఎప్పటికప్పుడు సొంత డబ్బులతో బాగు చేయిస్తున్నాను. ఉపాధ్యాయులంతా కలసి సహకరిస్తున్నారు. గతేడాది వేసవి సెలవులలో ఒక నెల ప్రత్యేక క్రీడాశిక్షణ తరగతులు నిర్వహించాం. రెండేళ్లలో 78 మంది రాష్ట్రస్థాయి క్రీడాకారులు తయారయ్యారు. గణేష్, దివాకర్ అనే విద్యార్థులిద్దరు జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ప్రస్తుతం వారు తిమిడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఎక్కువ మంది బాలికలు క్రీడల పట్ల ఆసక్తి చూపిస్తున్నారు.

- సీహెచ్.వెంకటరావు, ప్రధానోపాధ్యాయులు, వెంకటరమణపేట

పరిశ్రమించవోయి

- యువత ఉద్యోగాల సాధనకు దోహదపడుతున్న జీవీఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణం



ఆ క్రీడా మైదానం ప్రత్యేకత సంతరించుకుంటోంది. పోలీసు ఉద్యోగాల కర్మాగారంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి బలగాల ఎంపికల పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు ఆ మైదానం చిరునామాగా మారింది. ఇక్కడ కోరాడ వేణు అనే యువకుడు ఉచితంగా శిక్షణ ఇస్తుండటంతో అధిక సంఖ్యలో పోలీసు, ఆర్మీ, ఇతర దళాల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. దీంతో చీపురుపల్లి పట్టణ శివారున ఉన్న జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణ ఉద్యోగాల ఉత్పత్తి కేంద్రంగా ఖ్యాతి పొందుతోంది. - చీపురుపల్లి, న్యూస్‌టుడే

చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలోని పాలకొండ రహదారికి ఆనుకుని ఉన్న జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సువిశాల ప్రాంగణంలో ఉంటోంది. దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో క్రీడా మైదానం ఉండటంతో నియోజకవర్గానికి చెందిన యువత అంతా ఇక్కడే ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం శారీరక దృఢత్వ శిక్షణ పొందుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి పోలీస్ కానిస్టేబుళ్లు, ఎస్సైలు, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ వంటి ఉద్యోగాల పరీక్షలకు వెళ్లే వారంతా చీపురుపల్లిలో ఉంటూ శిక్షణ పొందుతున్నారు. నియోజకవర్గంతో పాటు, శ్రీకాకుళం జిల్లాలోని పొందూరు, లావేరు, జి.సిగడాం మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో యువత చీపురుపల్లి వచ్చి శిక్షణ పొందుతున్నారు. వీరంతా జీవీఆర్ కళాశాలలో శారీరక దారుఢ్య శిక్షణ తీసుకుంటున్నారు. గతంలో బాలుర ఉన్నత పాఠశాల దీనికి వేదికగా ఉండేది. దాన్ని అభివృద్ధి చేసేందుకు మట్టి వేయడంతో తర్ఫీదు పొందేందుకు అవకాశం లేక గత ఏడాది కాలంగా ఈ కళాశాల క్రీడా ప్రాంగణం పూర్తి స్థాయి శిక్షణ వేదికగా మారింది. నిత్యం యువత రాకతో మైదానం సందడిగా మారుతోంది.

అధిక సంఖ్యలో ఉద్యోగాలకు ఎంపిక: కొన్నాళ్ల కిందట జరిగిన కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఎస్‌సీ కానిస్టేబుళ్ల ఉద్యోగాల పరీక్షలకు ఇక్కడ తర్ఫీదు పొందిన వారిలో 30 మంది యువకులు ఉద్యోగాలు సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సివిల్, ఏఆర్, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లకు చెందిన 22 మంది యువత ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఏపీఎస్సీకి ఇద్దరు యువకులు ఎస్సైలుగా ఎంపికయ్యారు. అక్టోబరు 3 నుంచి విజయనగరంలో నిర్వహించిన ఆర్మీ ర్యాలీకి చీపురుపల్లి పరిసర మండలాలకు చెందిన యువత 150 మంది యువత తర్ఫీదు పొందుతున్నారు. దీంతో క్రీడా మైదానం యువతతో కోలాహలంగా మారుతోంది. రోజూ స్ఫూర్తిని నింపే కేంద్రంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఎస్ఎస్‌సీ కానిస్టేబుళ్ల భర్తీకి వచ్చే నెలలో ప్రకటన విడుదల కానుంది. దేశ వ్యాప్తంగా 72 వేల పోస్టులు భర్తీ చేయనున్నారు. దీంలో రాష్ట్రానికి 7వేల పోస్టులు కేటాయించే అవకాశం ఉంది. దీనికి ఇప్పటి నుంచే యువత సిద్ధమవుతున్నారు.

ఉచితంగా శిక్షణ: కళాశాలలో క్రీడా మైదానంలో నిత్యం యువత శిక్షణ పొందుతూ ఉంటోంది. ఏడాది పొడవునా ఏదో ఒక రకమైన పోస్టులకు ప్రకటన విడుదల అవుతూ ఉంటోంది. వీరికి స్థానిక క్రీడా కోచ్ కోరాడ వేణు రోజూ ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. చాలా ఏళ్లగా చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలో పలు క్రీడా అంశాల్లో వేణు శిక్షణ ఇస్తున్నారు. కళాశాలలో ఉద్యోగాల పరీక్షలకు వెళ్లే అభ్యర్థులకు కూడా తనకున్న అపార అనుభవంతో శారీరక దారుఢ్య పరీక్షలకు సంబంధించి తర్ఫీదు ఇస్తున్నారు. అప్పుడప్పుడు పలువురు నిపుణులను తీసుకొచ్చి అభ్యర్థులకు మెలకువలు చెప్పిస్తున్నారు. ఇవి యువతకు బాగా ఉపయోగపడుతున్నాయి. శిక్షణ పొందే అభ్యర్థులు కూడా రోజురోజుకు పెరిగిపోతున్నారు. చీపురుపల్లికి చెందిన ఆర్మీ ఉద్యోగ రుంకాన శివ, ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి కంది హేమంత్‌కుమార్ సెలవుల్లో వచ్చి వీరికి శిక్షణ ఇస్తున్నారు. పోలీస్, ఆర్మీ ఉద్యోగాలకు శారీర దారుఢ్య పరీక్ష అతి ప్రధానమైనది. యువతకు శిక్షణ ఇస్తూ మెరికల్లా తీర్చిదిద్దడంతో వారిలో ఆత్మవిశ్వాసం పెంచుతున్నారు. యువతను ఎస్సైలు, కానిస్టేబుళ్లుగా, ఆర్మీ జవానులుగా తయారు చేస్తున్నారు.



జీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో శారీరక దృఢత్వ పరీక్షకు సిద్ధమవుతున్న యువత

రోజూ ఇస్తున్నాం: జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రోజూ శిక్షణ ఇస్తున్నాం. చుట్టు ప్రక్కల మండలాల నుంచి చీపురుపల్లి వచ్చి కానిస్టేబుళ్లు, ఎస్సైలు, ఆర్మీ ఉద్యోగాల రాత పరీక్షకు శిక్షణ పొందుతున్నారు. వారంతా రోజూ ఉదయం సమయంలో కళాశాలకు శిక్షణకు వస్తున్నారు. కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు 1600, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్ అంశాల్లో ఎలా సన్నద్ధం కావాలో నేర్పుతున్నాం. ఆర్మీ అభ్యర్థులు 1600 మీటర్ల పరుగు, పులప్స్ అంశాల్లో అర్హత సాధించాల్సి ఉంది. అభ్యర్థులకు తర్ఫీదు ఇస్తున్నాం. .క్రీడా మైదానం ఉపయోగపడుతోంది.

-కోరాడ వేణు, శిక్షకుడు, చీపురుపల్లి

పరుగు తీస్తున్న అభ్యర్థులు



మట్టి మేలు తలపెట్టారు...



ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వచ్ఛభారత్ స్ఫూర్తితో గత ఏడాదిలా ఈ సంవత్సరం కూడా మట్టి వినాయక విగ్రహాలతో వినాయక చవితి నిర్వహించుకుంటే మన భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందివ్వగలం. ఇదే స్ఫూర్తిని యువత అందిపుచ్చుకుని మట్టితో తయారైన విగ్రహాలను ఆరాధించే దిశగా ముందుకు సాగాలి. జల, జీవరాశుల వినాశనానికి మనిషి కారణం కాకుండా ఈ ఏడాది వినాయక చవితిని భిన్నంగా జరుపుకుందాం. రండీ.. అలా అంతా ముందుకు కదలండి.. అంటూ కొన్ని స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు నడుంబిగిస్తున్నాయి. – విజయనగరం కంటోన్మెంట్, గరివిడి, న్యూస్‌టుడే

యువతను మార్చాలనే ఆలోచన: స్పార్క్

రంగుల ప్రపంచంలో ఆధునిక పోకడలతో పండగల్ని నిర్వహిస్తోన్న యువత తమ వైఖరిని మార్చుకోవాల్సి ఉంటుందంటూ ఊరు వాడా చైతన్య పరుస్తోంది స్పార్క్ స్వచ్ఛంద సంస్థ. గ్రామీణులు మట్టి విగ్రహాలను పూజిస్తే.. పట్టణ ప్రాంతంలో యువత అందరిని ఆకర్షించాలనే ధోరణితో రకరకాల రసాయనాలు కలిపే ప్రతిమలు వాడుతోంది. ఇది విష సంస్కృతి అంటూ తెలియజేస్తూ గత ఏడేళ్లుగా మట్టి వినాయక ప్రతిమలు విస్తృతంగా పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు నడుంకట్టింది. ఇంటి నుంచే ప్రారంభించి గ్రామం, మండలం, జిల్లా వరకు చైతన్యవంతం చేయాల్సి బాధ్యత యువతరంపై ఉందన్న ఆలోచనతో ఆ దిశగా సంస్థ అడుగులేస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్లకు వెళ్లి ఈ మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తూ అందరిలోనూ ఆలోచనల్ని రేకెత్తిస్తోంది.



ఆటోలో ఉంచి మరీ మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న స్పార్క్ సొసైటీ ప్రతినిధి పద్మనాభం

వాతావరణం కలుషితం కాకూడదు...



చీపురుపల్లికి చెందిన ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ ప్రతి ఏటా మట్టి వినాయకునితో పూజలు చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మట్టి విగ్రహాల తయారీదారులను చీపురుపల్లి, గరివిడి ప్రాంతాలకు రప్పించి వారిని ప్రోత్సహిస్తున్నారు. ప్రతీ ఏటా 1000 నుంచి 2000 వరకు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈసారి వినాయక చవితి ఉత్సవాలకు చీపురుపల్లి, గరివిడిలో తమ అసోసియేషన్ ద్వారా 1000 వరకు మట్టిప్రతిమలను పంపిణీ చేయనున్నట్టు రమణ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగులతో కూడిన విగ్రహాల మూలంగా పర్యావరణానికి కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి చైతన్య పరుస్తున్నట్టు చెప్పారు.

జీవకోటికి ముప్పు వాటిల్లుతోంది: జేవీవీ

విషపూరిత రసాయనాలతో తయారైన వినాయక విగ్రహాల కారణంగా జీవకోటికి ముప్పు వాటిల్లనుంది. ఇది గ్రహించిన జనవిజ్ఞానవేదిక పదేళ్లగా పలు విధాలుగా ఇందుకు ప్రజలను చైతన్యపరుస్తూ వస్తోంది. ఇందులో భాగంగా జేవీవీ ప్రతి ఏటా మట్టి వినాయక విగ్రహాలను జిల్లాలో పలు ప్రాంతాల్లో పంపిణీ చేస్తోంది. విగ్రహాల పంపిణీతో పాటు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాల వల్ల కలిగే అనర్థాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసే క్రమంలో చైతన్య కార్యక్రమాలు చేపడుతోంది. రసాయనాలతో రూపొందించిన విగ్రహాలతో వాతావరణ కాలుష్యంతో పాటు భూగర్భ జలాలు కలుషితం అవుతాయన్న ఒకే ఒక్క నినాదంతో జేవీవీ తన ఉద్యమాన్ని ముందుకు తీసకువెళ్తోంది. మట్టి విగ్రహాలు మేలని ప్రచారం చేస్తోంది.

2500 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

చీపురుపల్లికి చెందిన గవిడి సురేష్ యూత్ సర్కిల్ గత 8 ఏళ్లుగా మట్టి వినాయకునితోనే పూజలు జరపాలని ప్రచారం చేస్తుంది. ఈ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే చవితి సంబరాల్లో మట్టి వినాయకుడినే శిబిరంలో ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తోంది. ప్రతి ఏటా మట్టి వినాయక ప్రతిమలు తయారు చేయించి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తుంది. ఈ ఏడాది 2,500 వరకు మట్టి వినాయక ప్రతిమలు తయారు చేయిస్తున్నామని వీటిని ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తామని ఆ సర్కిల్ ప్రతినిధి గవిడి సురేష్ తెలిపారు. ప్లాస్టర్ పారిస్‌ను ఎంత తగ్గిస్తే పర్యావరణానికి అంత మంచిదని ప్రజల్లో ప్రచారం చేస్తున్నట్టు ఆయన తెలిపారు.



అంతా స్పందించాలి: శ్రీసాయికృష్ణ వాకర్స్ క్లబ్



పట్టణంలోని కామాక్షీనగర్‌కు చెందిన శ్రీసాయికృష్ణ వాకర్స్ క్లబ్ గత ఎనిమిదేళ్లగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తోంది. మట్టి వినాయక ప్రతిమ కావాల్సిన ప్రతి ఒక్కరికీ అందించే దిశగా పంపిణీ చేపడుతోంది. అందరూ స్పందించి పర్యావరణాన్ని కాపాడగలిగితే మానవాళి మనుగడకు హాని జరగదని, అన్ని అనుకున్నట్టు పాటిస్తే ఆరోగ్యకరమైన సమాజం సాధించగలమంటూ ప్రచారం చేస్తోంది. కేవలం వినాయక ప్రతిమలే కాదు ఇంట్లో ఉంచుకునే అనేక రకాల బొమ్మలు మట్టివే ఉంచితే ఎంతో మేలని ప్రచారం చేస్తోంది ఈ క్లబ్.

పైడితల్లికి బూరెల నైవేద్యం



విజయనగరం పైడితల్లి అమ్మవారు ప్రీతికరమైన మంగళవారం బూరెల నైవేద్యంలో భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. ఒక భక్తుడు సమర్పించిన ఈ నైవేద్యంలో తల్లిని దర్శించేందుకు భక్తులు పోటీపడ్డారు. తల్లి చల్లని ఆశీస్సులు అంతా అందుకున్నారు. అనంతరం బూరెలను భక్తులకు ప్రసాదంగా అందజేశారు.

- న్యూస్‌టుడే, కంటోన్మెంట్.

ఆహార ప్రదర్శన



పౌష్టికాహారంగా పలు తిను పదార్థాల ప్రదర్శన

విద్యార్థులు పాఠాలేగాకుండా పోషక ఆహారంపై కూడా అవగాహన పెంచుకోవాలని సాలూరు పురపాలక సంఘ అధ్యక్షురాలు గొర్లె విజయకుమారి అన్నారు. సాలూరు పట్టణం డబ్బీరువీధిలో ఆహార పండగ ప్రదర్శన ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలోని వంటకాలు పలువుర్ని నోరూరించాయి.

–న్యూస్‌టుడే, సాలూరు.





డ్రైఫ్రూట్స్ ట్రైన్ పేరిట దోసకాయ, క్యారెట్‌తో రైలుబొమ్మ తయారీ చేసి డ్రైఫ్రూట్స్ ప్రదర్శన

ఫ్రూట్ సలాడ్, మొలకల మిక్చర్



పలు పిండివంటలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పదోతరగతి

సాంఘికశాస్త్రం

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^{\circ}4' - 37^{\circ}6'$ ఉత్తర అక్షాంశాలు, $68^{\circ}7' - 97^{\circ}25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
   1) SBI 2) World Bank
   3) Muthoot Finance
   4) Government of India 5) SEBI
2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
   1) 23 July 2) 31 July 3) 1 August
   4) 13 July 5) 28 July
3. The RBI sold the SGB to buyers through .....
   1) banks 2) designated Post Offices
   3) recognized Stock Exchanges
   4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above
4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
   1) Individuals 2) HUFs 3) Trusts
   4) Universities and Charitable Institutions
   5) All of above
5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
   1) 3 grams 2) 8 grams 3) 10 grams
   4) 1 gram 5) 12 grams
6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
   1) 5th year 2) 1st year 3) 4th year
   4) 2nd year 5) 3rd year
7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
   1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
   4) 2000 gms 5) 250 gms
8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
   1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
   4) 40 kgs 5) 30 kgs
9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
   1) Bonds are eligible for conversion into DEMAT form
   2) Bonds will be tradable on stock exchanges
   3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
   4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
   5) KYC (Know Your Customer) compulsory to buy
10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
    1) 2.50 % per annum 2) 1.50 % per annum
    3) 8.50 % per annum 4) 4.50 % per annum
    5) 7.50 % per annum
11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
    1) LIBOR-to-value 2) linked-to-value
    3) liability-to-value 4) loan-to-value
    5) locker rent-to-value
12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
    1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%
13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
    1)Average Net Bank Credit
    2)Adjusted Net Batch Credit
    3) Adjusted Nil Bank Credit
    4) Adjusted Net Bank Credit
    5) Allotment Net Bank Credit
14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
    1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%
15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
    1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%
16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
    1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%
17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
    1) 7.5% 2) 10.5%
    3) 6.8% 4) 8.2% 5)10.5%
18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
    1) 1 June 2016 2) 26 February 2016
    3) 1 February 2014 4) 21 December 2015
    5) 27 November 2014
19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
    1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%
20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
    1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%
21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
    1) Rs.1,000 crore
    2) Rs.5,000 crore 3) Rs.500 crore
    4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ప్రతిభ

ఉద్యోగాలు Jobs



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.

✦ వ్యవధి: ఏడాది.

✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.

✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.

✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.

✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.

✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: ***31 ఆగస్టు***

వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటీస్ - 80, టెక్నీషియన్ అప్రెంటీస్ - 59)

✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.

✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.

✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.

✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 32.

✦ రిజిస్ట్రార్ - 1.

✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.

✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.

✦ జూనియర్ ఇంజినీర్ - 3. ✦ స్టాఫ్ నర్స్ - 4

✦ జూనియర్ టెక్నీషియన్ - 12.

✦ జూనియర్ అసిస్టెంట్ - 10.

✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.

✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..

www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు

★ ఇస్రోలో అప్రెంటీస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు

★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15* సెప్టెంబరు

★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4* సెప్టెంబరు

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 15116

✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)

✦ పట్వారీ - 140

✦ లీగల్ అసిస్టెంట్ - 13

✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540

✦ ప్రైమరీ టీచర్ - 4366

✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496

✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)

✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919

✦ డ్రాయింగ్ టీచర్ - 295

✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199

✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.

✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్సెస్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.

✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432

✦ మ్యూజిక్ టీచర్ - 46

✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: ***15 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)

✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ

✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.

✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**

✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.

✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.

✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.

✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు

✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 16

✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.

✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: ***31 ఆగస్టు***

వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: 36

✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్‌ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీడీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.

✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: ***6 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).

అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.

లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.


✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.

✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**

✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3

✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)

✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.

✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.

✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.

✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✦ చివరి తేదీ: **4 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

✦ సీట్ల సంఖ్య: 23.

✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.

✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.

✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

గిరిజన కళాశాల వసతిగృహం పరిశీలన

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : ఎస్.కోట పట్టణంలో పుణ్యగిరి రోడ్డులో గిరిజన కళాశాల బాలుర వసతిగృహాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ వసతిగృహంలో బియ్యం బయట ఉండడం చూసి వాటిని పరిశీలించారు. బియ్యంలో ధాన్యం ఉండటాన్ని చూశారు. మంచి బియ్యం వచ్చేలా చూడాలన్నారు. మరుగుదొడ్లు పాడయ్యాయని, దుర్వాసన వస్తుందని, బోరులో బురద నీరు వస్తుందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వసతిగృహ సంక్షేమాధికారి గురించి వాకబు చేయగా ఆయన సెలవులో ఉన్నట్టు తెలిపారు. దీంతో ఆయనతో ఫోన్లో మాట్లాడి వసతిగృహంలో మరుగుదొడ్లు తక్షణం బాగు చేయించాలన్నారు. బురదనీరు వస్తున్న బోరు విషయం తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని..? ప్రశ్నించారు. సెలవు నుంచి వచ్చాక ఇంటికి రావాలని, బోరు మంజూరు చేసి వెంటనే వేయిస్తానన్నారు. విద్యార్థులు జ్వరాలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వసతిగృహంలో విద్యార్థులుండటాన్ని చూసి ఎందుకు తరగతులకు హాజరు కాలేదని అడిగారు. బాగా చదువు కోవాలని, సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆమె వెంట ఎంపీపీ వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు రామలక్ష్మి, సర్పంచి లక్ష్మి, తహసీల్దార్ అరుణకుమారి, మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలోనే పార్టీలని... ఆ తరువాత అంతా సమష్టిగా పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో ఆమె మంగళవారం పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆరు అంగన్‌వాడీ కేంద్రాలకు పంచాయతీపరంగా 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.30 వేలతో కొనుగోలు చేసిన గ్యాస్ పొయ్యిలు, వంటపాత్రలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలు బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎంపీపీ ఆర్.వెంకన్న, తెదేపా మండల అధ్యక్షులు జీఎస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి జుత్తాడ రామసత్యం, సీనియర్ నాయకులు రాయవరపు చంద్రశేఖర్, సర్పంచి గొర్లె దేముడు, మాలమహానాడు మండల అధ్యక్షులు డోల కేశవ, తహసీల్దారు అరుణకుమారి, సీడీపీఓ శాంతకుమారి, తెదేపా కార్యకర్తలు, మండలసర్వేయరు గాలి సన్యాసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమా ఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్ పెప్పర్ ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్ పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాటీనీ: ముద్దుగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడో చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: షెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలీమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

సీతాఫలం సాగు వివరాలు



అడవుల్లో లభ్యమయ్యే చిరు అటవీ ఉత్పత్తుల్లో సీతాఫలం ప్రధానమైనది. దీనిని తోటల్లో నాటి, కొన్ని మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని కృషివిజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త బి.చంద్రమౌళి, డాక్టర్ ఎం.చైతన్యకుమారి తెలిపారు.

సీతాఫలం ప్రధానంగా ఉష్ణమండల పంట. ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. పుష్పించే దశలో పొడి వాతావరణం, కాయ ఏర్పడే దశలో అధిక తేమ, 50-75 సెం.మీ. వర్షపాతం సీతాఫలం పంటకు అనుకూలం. చౌడు, క్షార గుణం కలిగిన నేలల్లో మినహా అన్ని రకాల నేలల్లోనూ సాగు చేయవచ్చు. మురుగు నీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు సైతం సీతాఫలం సాగుకు అనుకూలం.

మొక్కలు నాటే విధానం: 60×60×60 సెం.మీ. పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రా. ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కొమ్మల కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి. అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి.

నీరుకట్టే విధానం: మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. పిచ్చర్ పద్ధతి(కుండల ద్వారా)లో నీటిని మొక్కలకు అందించవచ్చు. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండు బారతాయి. పొడి వాతావరణ పరిస్థితుల్లో మొక్కల చుట్టూ మొదళ్లలో వరి పొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

ఎరువులు: కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రాములు నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్‌ను వేసుకోవచ్చు.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం (విజయనగరం జిల్లా)

మునగ సాగులో మెలకువలు



మునగను ఏక, బహు వార్షిక పంటగా సాగు చేసుకోవచ్చు. ఎర్రనేలలు అత్యంత అనుకూలం. నేల ఉదజని సూచిక 60-80 వరకూ ఉన్నా సాగుచేయవచ్చు.

★ ఏక వార్షిక రకం పీకేఎం-1. ఈ రకాన్ని ఎకరానికి 250 గ్రాములు గింజల చొప్పున నేరుగా పొలంలో విత్తుకోవచ్చు లేదా పాలిథిన్ సంచుల్లో విత్తి, ఆ తర్వాత వాటిని పొలంలో నాటుకోవచ్చు.

★ బహువార్షిక రకాలైన జాఫ్నా రకాన్ని 90-100 సెం.మీ. పొడవు 5-8 సెం.మీ. మందం గల కొమ్మలు నాటి వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు అవసరమవుతాయి. సెప్టెంబర్ వరకూ నాటుకోవచ్చు.

★ మొక్క నాటే ప్రతీ గుంతలో 10 కిలోల పశువుల ఎరువు, 250 గ్రాములు వేప పిండి, సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి. నాటిన 3, 6, 9 నెలలకు ఒకసారి ఒక్కో మొక్క వద్ద 100 గ్రాములు యూరియా, 80 గ్రాములు ఎమ్‌వోపీ వేసి నీరు పెట్టాలి. విత్తిన 90వ రోజు జిబ్బరెల్లిక్ ఆసిడ్ ద్రావణాన్ని పిచికారి చేయడం ద్వారా కాయపొడవు, బరువు, గుజ్జు, విత్తన శాతం పెరుగుతుంది.

★ విత్తనం మొలకెత్తే వరకూ మూడు రోజులకు ఒకసారి నీటి తడివ్వాలి. తర్వాత 10-15 రోజులకు ఒకసారి ఇస్తే సరిపోతుంది. మొక్కల వరుసల మధ్య అంతర పంటలుగా అలసంద, బెండ, వంగ, బీన్స్ మొదలైన వాటిని పండించవచ్చు.

★ మొక్కలు 75 సెం.మీ. ఎత్తు పెరిగిన తర్వాత, నాటిన 60-90 రోజుల్లోపు చివరి అంచులు తుంచివేయాలి.

వంటలకు తంటాలు

- ఆశ్రమ పాఠశాలల్లో అరకొర సిబ్బంది
- విద్యార్థుల సాయమే ఎక్కువ
- సంరక్షకుల సొంత డబ్బులతో కొన్నిచోట్ల నియామకం



భోజనం వడ్డించడంలో సాయం చేస్తున్న విద్యార్థులు

కురుపాం, న్యూస్‌టుడే

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థులకు భోజనం వండాల్సిన సిబ్బంది అరకొరగా ఉండడంతో సేవలు సకాలంలో అందడంలేదు. దీనితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సంఖ్య ఎక్కువ ఉండే పాఠశాలల్లో విద్యార్థులే సాయం చేయాల్సిన పరిస్థితి. సరిపడా సిబ్బందిని నియమించకపోవడంతో సేవల్లోనూ జాప్యం జరుగుతోంది. దీంతో కొంతమంది వసతి గృహం సంరక్షకులు సొంత నిధులతో కూలీలను నియమించుకొని విద్యార్థులకు భోజనాలు అందించే ఏర్పాట్లు చేసుకున్నారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని 55 ఆశ్రమ పాఠశాలు, వసతిగృహాల్లో 170 మంది వంటల మనుషులు, కమాటీలు, వాచ్‌మెన్‌లు రెగ్యులర్, పొరుగు సేవలు, దినసరి వేతనంపై పనిచేస్తున్నారు. వీరంతా 13,259 మంది విద్యార్థులుకు సేవలు అందిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతీ వంద మంది విద్యార్థులకు ఒక వంట మనిషి, కమాటీ, వాచ్‌మేన్ ఉండాలి. ఉపప్రణాళిక ప్రాంతంలో ఇదెక్కడా అమలు కావడం లేదు. అరకొర సిబ్బంది ఉండడంతో విద్యార్థులే తోటి విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నారు. మరికొన్ని చోట్ల గుడ్లు తొక్కలు తీయడం, కూరగాయలు తరగడం వంటి పనుల్లో సాయం చేస్తున్నారు. ఆశ్రమ పాఠశాలల పరిశీలనకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు భోజనం బాగోలేదని, మెనూ అమలు కావడం లేదని విమర్శించడం మినహా అరకొర సిబ్బందిపై నోరెత్తడం లేదనే మాటలు వినిపిస్తున్నాయి.

సొంతనిధులతో సిబ్బంది నియామకం

ఎక్కువ మంది విద్యార్థులు ఉండే ఆశ్రమపాఠశాలలు, వసతిగృహాల్లో సంరక్షకులు సొంతనిధులతో వంటపనివాళ్లను నియమించుకుంటున్నారు. దీంతో వారిపై ఆర్థిక భారం పడుతోంది. కొన్నిచోట్ల విద్యార్థులకు పెట్టాల్సిన మెనూ తగ్గించి వేతనాలు చెల్లిస్తున్నామని సంరక్షకులు బాహాటంగానే చెబుతున్నారు. అరకొర సిబ్బందితో శక్తికి మించి పని చేయాల్సి వస్తోందని, ఇది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వంట మనుషులు అంటున్నారు. 600 మంది విద్యార్థులకు ఒక్కదాన్నే వంట చేయాల్సి వస్తోందని వంట మనిషి కె.విజయలక్ష్మి వాపోతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం

ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో పిల్లలకు భోజనం వండేందుకు సరిపడా సిబ్బంది లేకపోవడం వాస్తవమే. పిల్లలకు చదువు నేర్పేందుకే పాఠశాలల్లో చేర్పిస్తున్నాం. వీరితో పని చేయించడం సరికాదు. అదనపు సిబ్బంది నియామకం కోసం ఉన్నతాధికారులకు నివేదికను పంపిస్తాం.

- నారాయణుడు, ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమం శాఖ

పురుగుమందు తాగి యువతి మృతి



దేవి (పాత చిత్రం)

కాపుసోంపురం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ కాపుసోంపరం గ్రామానికి చెందిన వల్లంశెట్టి సత్తి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు ముగ్గురు పిల్లలు. పెద్దమ్మాయికి పెళ్లి చేశారు. రెండో అమ్మాయి పేరు దేవి (20). విశాఖలోని ఒక ప్రవేటు ఆసుపత్రిలో ల్యాబ్ సహాయకురాలిగా పని చేస్తూ తండ్రికి అండగా నిలుస్తోంది. మరి ఏం కష్టం వచ్చిందో సోమవారం సాయంత్రం ఇంట్లో పురుగు మందు తాగేసింది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి ఆమెను తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం చనిపోయింది. ఎస్ఐ మారూఫ్ విలేకరులతో మాట్లాడుతూ పురుగు మందు ఆమె తాగిందని. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో 123 సహిత క్లబ్‌లు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిల్లాలో ముగ్గురు కన్నా ఎక్కువ ప్రత్యేక అవసరాల పిల్లలు ఉన్న పాఠశాలల్లో 123 సహిత క్లబ్‌లు పనిచేస్తున్నాయని సహిత విద్య జిల్లా సమన్వయకర్త భారతి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక భవిత కేంద్రం పరిశీలనకు వచ్చిన ఆమె 'న్యూస్‌టుడే' తో మాట్లాడారు. జిల్లాలో 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాల పిల్లలపై సర్వే నిర్వహించామని, ఇందులో 6,426 మంది ప్రత్యేక అవసరాల పిల్లలు ఉన్నట్టు గుర్తించామన్నారు. ప్రత్యేక అవసరాల గల పిల్లల్లో 594 మంది భవిత కేంద్రాలకు వచ్చి సేవలందుకుంటున్నారని, మరో 551 మంది వారానికి ఒకరోజు భవిత కేంద్రంలో ఫిజియోథెరఫీ చేయించుకుంటున్నారన్నారు. భవిత కేంద్రంలో రెండేళ్ల పాటు సేవలందుకుని కమ్యూనికేషన్ స్కిల్స్, యాక్టివ్ స్కిల్స్, జీవన స్కిల్స్, తదితర నైపుణ్యాలు పొంది పాఠశాలల్లో చేరిన పిల్లల కోసం పాఠశాలల్లో సహిత క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇతర పిల్లలతో ప్రత్యేక అవసరాలు పిల్లలు కూడా కలసి పోయేందుకు ఈ క్లబ్‌లు ఉపకరిస్తాయన్నారు. ఈ క్లబ్‌లో ప్రధానోపాధ్యాయులు, తరగతి ఉపాధ్యాయులు, పి.ఈ.టి, ప్రత్యేక అవసరాల పిల్లల తల్లిదండ్రులు, మామూలు పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు ఉంటారన్నారు. మిగతా పిల్లలతో కలసి ఆటలు ఆడించడం చేయాలన్నారు. మామూలు పిల్లలతో కలసిపోయేలా వీరిని తీర్చిదిద్దాలన్నారు. 15 రోజుల కొకసారి ఐటీఆర్‌టీ పాఠశాలను సందర్శిస్తారన్నారు. జిల్లాలో 34 భవిత కేంద్రాలుండగా అందులో 12 కేంద్రాలకు మాత్రమే శాశ్వత భవనాలున్నాయన్నారు. మిగతా 22 కేంద్రాలు ఎమ్మార్సీ, లేదా పాఠశాల గదుల్లో నడుస్తున్నాయన్నారు. ఇటీవల ఎత్తివేసిన, తరలించిన పాఠశాల గదులను భవిత కేంద్రాలకు కేటాయించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అంతకుముందు భవిత కేంద్రాన్ని పరిశీలించిన ఆమె పిల్లల నమోదు సంఖ్య పెంచాలన్నారు. ఫిజియెథెరపిస్టు డాక్టరు పల్లవి, ఐఈఆర్‌టీలు సత్యనారాయణ, లీలాకృష్ణ పాల్గొన్నారు.

వీఏఓల భార్యలకు పింఛను సదుపాయం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మృతి చెందిన వీఏఓల భార్యలకు ప్రభుత్వం పింఛను సదుపాయం కల్పించిందని రాష్ట్ర విశ్రాంత వీఏఓలు, పార్ట్‌టైమ్ సహాయకులు, కార్యదర్శుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన వెంకటరమణ తెలిపారు. ప్రభుత్వంతో యూనియన్ తరపున పోరాటం చేసి సాధించుకున్నామని ఆయన చెప్పారు. ఇప్పటికే ఈ ఉత్వర్వులు జిల్లాకు వచ్చాయన్నారు. జిల్లాలో 245 మంది ఉన్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం కొంతమంది విశ్రాంత వీఏఓలతో కలసి ఆయన తహసీల్దారు జె.రాములమ్మ వద్దకు వచ్చి నివేదించారు. పింఛను ఉత్వర్వులు గురించి పూర్తి అవగాహన కల్పించుకోవచ్చని ఆయన వెల్లడించారు.



ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

వచ్చే నెల 2, 3 తేదీల్లో ఖోఖో ప్రీమియర్ లీగ్

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: ఖోఖో సంఘం ఆధ్వర్యంలో దివంగత టి.అశోక్‌కుమార్, కాగిత గణేష్ జ్ఞాపకార్థం సెప్టంబర్ 2, 3 తేదీల్లో విజయనగరం ఎంఆర్ మైదానంలో ఖోఖో ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బాలకృష్ణ,, కోరాడ గోపాలరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం కస్పా పాఠశాలలో నిర్వహించిన ఆహ్వానపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బాలకృష్ణ మాట్లాడుతూ అశోక్‌కుమార్, కాగిత గణేష్ కుటుంబ సభ్యుల సహకారంతో రెండు రోజుల పాటు పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గెలుపొందిన జట్లుకు రూ. 10వేలు, రూ.7,500, రూ.5వేలు వరుసగా అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా క్రీడా దుస్తులు, ఉచిత భోజనం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు టి.అనిల్‌కుమార్, పి.హరీష్ పాల్గొన్నారు.

ప్రవర్తన బాగుంటే రౌడీ షీట్లు ఎత్తివేస్తాం: డీఎస్పీ

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ప్రవర్తన బాగుందనిపిస్తే రౌడీ షీట్లు ఎత్తివేస్తామని రౌడీ షీటర్లకు విజయనగరం డీఎస్పీ ఏవీ రమణ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన రౌడీషీట్లు నమోదైన వారితో ఆయన సమావేశమయ్యారు. అయిదేళ్ల కాల పరిమితిగా నిర్ణయించుకొని వారి ప్రవర్తన, ఆరోగ్య సమస్యలు, వృద్ధాప్యం తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని రౌడీషీట్లు ఎత్తివేసే ఆలోచనలో పోలీసు శాఖ ఉందన్నారు. అయితే కేసులు నమోదైన వాళ్లు తమ ప్రవర్తనను రుజువు చేసుకునేలా సమాజంలో తిరగాలని సూచించారు. ఎస్పీ జి.పాలరాజు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.



రౌడీషీట్లు ఉన్న వారితో డీఎస్పీ ఏవీ రమణ

ఇతరులకు ప్రవేశం లేదు!

లోగిశ రేవుకు వాహనాలు వెళ్లకుండా అడ్డుకుంటున్న గ్రామస్థులు



గ్రామస్థులు అడ్డుకోవడంతో నిలిచిన ట్రాక్టర్లు

లోగిశ(గజపతినగరం) న్యూస్‌టుడే

విజయనగరం , బొండపల్లి, గజపతినగరం మండలాల్లో, విజయనగరం పట్టణంలో ప్రతి చిన్న పనికి ఇసుక కావాలంటే లోగిశ ఇసుక రేవు నుంచి మాత్రమే వెళ్లాలి. దీన్ని ఆసరాగా తీసుకుని గ్రామస్థులు ఇసుకను ఇతర గ్రామాలకు చెందిన వారు తరలించకుండా ఉండేందుకు కట్టుబాటు చేసుకున్నారు. తమ గ్రామంలో ఉన్న ట్రాక్టర్లకు మాత్రమే వ్యాపారం జరిగేలా, ఇతరులకు సాంకేతిక కారణాలు చూపుతూ ఏమార్చుతున్నారు. దీంతో వారు విజయనగరంలో రూ.1600 నుంచి రూ.2 వేలకు ట్రాక్టరు ఇసుకను విక్రయిస్తున్నారు. మిగిలిన గ్రామాల్లో అధికారికి రేవులు లేనందున ఈవిధంగా తమ గ్రామానికి ప్రాధాన్యత లభించడం, ఇసుకను వ్యాపారం సజావుగా సాగిస్తున్నారు.

మూడు రోజులుగా నదిలోకి దిగనివ్వలేదు

.చంపావతి నదిలో లోగిశ గ్రామం వద్ద మాత్రమే ఇసుక ఉండడంతో అధికారిక రేవుగా ప్రకటించారు. గత మూడు రోజులుగా నదిలోకి దిగేందుకు రహదారి బాగులేనందున ఎవరి ట్రాక్టరూ దిగరాదంటూ గ్రామస్థులు ఆంక్షలు విధించారు. రోజూ ఇతర గ్రామాల నుంచి ట్రాక్టర్లు వెళ్లడం గ్రామస్థులు అడ్డుకోవడంతో తిరిగి ఖాళీగా వచ్చేస్తున్నారు. గా్రమానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు మాత్రం యథేచ్ఛగా ఇసుక వ్యాపారాలు సాగిస్తున్నారు. గ్రామస్థులు కళ్లాల్లో, పొలాల్లో వందలాది లోడ్లు ఇసుకను ముందుగానే నిల్వచేసుకున్నారు. ఆ నిల్వలను ప్రతి రోజూ విజయనగరానికి తరలించి విక్రయాలు చేస్తున్నారు. ట్రాక్టరు రూ.1500లకు విక్రయించాల్సి ఉండగా రూ.1600 నుంచి రూ.2 వేలకు విక్రయిస్తున్నారు. నదిలోకి వెళ్లే రహదారి బాగులేనప్పుడు పాత నిల్వలను విక్రయిస్తున్నారని గ్రామస్థులే తెలియజేస్తున్నారు. ఇతర గ్రామాలకు చెందిన ట్రాక్టర్లకు నదిలోకి దిగవద్దని ఆంక్షలు విధించి వారు మాత్రం వ్యాపారాలు చేసుకుంటున్నారని ఇతర గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అమలుకాని ఎస్పీ సూచనలు...

అక్రమంగా నిల్వలు చేసి వాటిని విక్రయిస్తే అక్రమ రవాణా కేసులు నమోదు చేస్తామని, అదేపనిగా నిల్వలను తరలిస్తుంటే నిల్వ చేసిన భూమినీ జప్తు చేస్తామని, రవాణా చేస్తున్న వ్యక్తిపై పీడీ చట్టం విధిస్తామని జిల్లా ఎస్పీ పాలరాజు చెప్పిన మాటలు లోగిశ గ్రామంలో అమలు కావడం లేదని పలువురు అంటున్నారు. గ్రామంనిండా ఇసుక నిల్వలు ఉన్నాయని, వాటిని ముందుగా గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాల్సి ఉందని అన్నారు. నదిలో రహదారి బాగులేనందున గ్రామానికి చెందిన ట్రాక్టర్లు వెళ్లనప్పుడు, అక్కడి నుంచి రోజూ 50 నుంచి 60 ట్రాక్లర్ల ఇసుక రవాణా జరుగుతోందని పలువురు అంటున్నారు.

వాహనాలు అడ్డుకుంటే చర్యలు తప్పవు: తహసీల్దార్

లోగిశ ఇసుకరేవుకు వెళ్తున్న వాహనాలను గ్రామస్థులు రహదారి బాగులేదంటూ అడ్డుకోవడం చట్టపరంగా నేరమని, అందుకు అలాంటి వారిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు బి.శేషగిరిరావు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. లోగిశ రేవులో ఎవరైనా ఇసుకను తీసుకోవచ్చని అన్నారు. గ్రామస్థులు అడ్డుకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాక్టరు ఇసుక లోడు రూ.1500లకు మించి విక్రయించరాదని, అదనంగా ఎవరైనా విక్రయిస్తే సమాచారం ఇవ్వాలని, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హాయ్! బుజ్జీ!!



2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!



టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం



టీచర్: రాముా! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు
2. Beatలో తిను
3. Teamలో తేనీరు
4. Stageలో వయసు
5. Priceలో మంచు
6. Partలో కళ
7. Phoneలో ఒకటి
8. Earthలో చెవి

- ఎస్. మణెమ్మ, కాజీపేట

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి





చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: బొమ్మల్లో ఉన్నవి: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X



ఉన్నదే ఇద్దరు.. వారూ వెళ్లారు

(మొదటిపేజీ తరువాయి) పరిస్థితి ఉండడంతో ఆయన పూర్తిస్థాయిలో ఇక్కడ సమయాన్ని కేటాయించలేకపోతున్నారు. ఎస్టేట్ అధికారి కరుణాకరరావుకు తాజాగా బదిలీ అయింది. కీలక పోస్టుల్లో ఉన్న వారు అందుబాటులో లేనందున యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహికులు ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం నడుస్తున్న యూనిట్ల నుంచి పన్నులు వసూలు చేయడంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. వీటిని పర్యవేక్షించే వారు లేక ప్రగతి మందగించే అవకాశాలున్నాయి. ఇప్పటికే సరైన సౌకర్యాలు అందడం లేదన్న విమర్శలు ఇక్కడ యూనిట్లు స్థాపించిన యజమానుల నుంచి ఉన్నాయి. పైగా ఎస్టేట్‌కు పూర్తిస్థాయి ప్రబంధకులను ఏర్పాటు చేయాలని గతంలో ఉన్నతాధికారులను కోరారు. ఇక్కడకు వచ్చిన ఏపీఐఐసీ ఛైర్మన్ దృష్టికి వారు తీసుకువెళ్లారు. ఇక్కడ పరిస్థితుల్లో మార్పులేదు సరికదా, ఉన్నవారిని వేరే ప్రాంతాలకు పంపించడం గమనార్హం. బదిలీ అయిన వారి స్థానంలో కొత్తవారు వస్తారని, ఎలాంటి ఇబ్బందులు ఉండవని తాజాగా బదిలీ అయిన ఎస్టేట్ అధికారి కరుణాకరరావు పేర్కొన్నారు.

నేడు రాష్ట్ర పండుగగా టంగుటూరి జయంతి

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని ప్రభుత్వం ఆదేశించినట్లు కలెక్టర్ వివేక్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగే వేడుకలకు అందరూ హాజరుకావాలని కోరారు.

ఉపాధి పనుల వివరాలు పక్కాగా ఉండాలి: కలెక్టరు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో కేంద్రబృందం పర్యటించనున్నందున పనుల రికార్డులను పక్కాగా ఉంచాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధి ఏపీడీ, ఏపీవో, ఈసీ, సాంకేతిక, క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధి కూలీలకు చెల్లించే వేతన రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. పనుల వద్ద సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పనుల వివరాలను ఎం.బుక్‌లో నమోదుచేయాలన్నారు. ఏపీడీలకు జాబ్‌చార్టుప్రకారం విధుల నిర్వహణపై అవగాహన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వీరికి విధుల నిర్వహణ వివరాలను తెలియజేయాలని పీడీకి ఆదేశించారు. తెర్లాం, సీతానగరం, బలిజిపేట, మెరకముడిదాం మండలాల్లో సగటు వేతనం తక్కువపై ఆరా తీశారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు డబ్బులు తీసుకుని పనులు మొదలుపెట్టని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. డ్వామా పీడీ రామచంద్రరావు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న కలెక్టర్ వివేక్

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తుల వెల్లువ

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా కేంద్రంలో అక్టోబర్ 6 నుంచి 17 వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో జిల్లా నుంచి పాల్గొనే అభ్యర్థులకు ఉచిత నైపుణ్య శిక్షణ యువజన సర్వీసుల శాఖ కల్పించింది. దీనికి దరఖాస్తులు ఆహ్వానించగా, గత వారం రోజుల వ్యవధిలో సుమారు 500 వరకు దరఖాస్తులు యువత నుంచి వచ్చాయని సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం.సత్యనారాయణ తెలిపారు. త్వరలో ఇంకా ఎవరైనా వస్తే అన్నింటిని పరిశీలించి అర్హత గల అభ్యర్థులను ఎంపిక చేసి ఉచిత నైపుణ్యాభివృద్ధి తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.



దరఖాస్తులు చేసుకునేందుకు కార్యాలయానికి వచ్చిన యువత

జిల్లా మైనార్టీ విభాగ కార్యదర్శిగా కరీం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఏపీసీసీ జిల్లా మైనార్టీ విభాగం కార్యదర్శిగా అబ్దుల్ కరీమ్‌ను నియమిస్తూ జారీచేసిన ఉత్తర్వులను డీసీసీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు మంగళవారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆదిరాజు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ, పార్టీ మైనార్టీ ఛైర్మన్ ఖుర్షీద్ అహమ్మద్ సైయిద్, రాష్ట్ర మైనార్టీ ఛైర్మన్ అహ్మద్ ఆలీఖాన్ ఆదేశాల మేరకు ఈయన్ని నియమించినట్టు చెప్పారు. కరీమ్ మాట్లాడుతూ మైనార్టీల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తామన్నారు. షేక్ ఖలీల్, షరీఫ్, ఖాదర్, రెహమాన్, కె.నమిత పాల్గొన్నారు.



కరీంకు నియామక ఉత్తర్వు అందిస్తున్న ఆదిరాజు

రూపాయలు తీసుకెళ్లి నీట్లో పోశారు

(మొదటిపేజీ తరువాయి) రూ.2.5కోట్లు ఖర్చుచేసి ప్రావేశికపనులు(ఎంట్రీపాయింటు ఎక్టవిటీస్) నిర్వహించారు. ఇంత ఖర్చుచేసి, ఇప్పుడు ఫలితం వైపు తిరిగిచూస్తే... ఎందుకు పనికిరాని పనులుగా ఇవి దర్శనమిస్తున్నాయి. ఈపథకం ప్రారంభం నుంచి పట్టుకుకూర్చున్న కొందరు ఉద్యోగుల నిర్వాకం వల్లే ఫలితాలు గిరిజనులకు చేరడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని వాటర్‌షెడ్ పథకాలు అమలవుతున్న మండలాల్లో ప్రావేశిక పనులను 'న్యూస్‌టుడే' బృందం పరిశీలించినపుడు వెలుగులోనికి వచ్చిన వాస్తవాలివి.

ఏఏ పనులు చేపట్టారు

● సాధారణంగా గిరిజనప్రాంతంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంటుందని తాగునీటి తొట్టెలు, ఆర్.ఒ.ప్లాంటులు, పైపులైన్లు అమరిక వంటి పనులకు ప్రాధాన్యం ఇచ్చారు. ● తర్వాత సౌరశక్తితో వెలిగే వీధి దీపాలు అమర్చారు. ● రైతులు తాము పండించుకున్న ఫలసాయాన్ని తీసుకొనేందుకు నూర్పుడుకళ్లాలను కొన్నిచోట్ల ఏర్పాటుచేశారు. ● గ్రామాల్లో యువతకు స్వయంపోషకంగా ఉంటుందనే ఉద్దేశంతో కొన్ని చోట్ల టెంటుహౌసులు కొనుగోలు చేయడానికి నిర్ణయించారు.

ఏ మండలంలో పనులు ఎలా ఉన్నాయి

కొమరాడ మండలంలో మసిమండ, పూడేసు, పెదశాఖ, కుంతేసు పంచాయతీలో ఎంట్రీపాయింటు ఏక్టవిటీ కింద పనులు చేపట్టారు.

● పెదశాఖలో రూ.2లక్షల వ్యయంతో ఆర్.ఒ ప్లాంటు ఏర్పాటుచేసినప్పటికీ ఇప్పటివరకు దీన్ని ప్రారంభించలేదు. ● మసిమండ, కిరికిట్టి, వానబడి, దర్శింగి గ్రామాల్లో తాగునీటి పథకాలు ఏర్పాటుచేశారు. ఇవేవి ఇప్పుడు పనిచేయడంలేదు. గ్రామాల్లో దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.. ● నిర్మాణంలో ఉన్న పనులన్నీ అసంపూర్తిగా వదిలేశారు. ● పనులు నిర్వహించిన తర్వాత వాటి వివరాలు తెలిపేలా బోర్డులు అమర్చాలి. అయితే ఏపనికి ఎంత మొత్తాన్ని వ్యయం చేశారనే విషయం మాత్రం ఎక్కడా తెలియనీయకుండా బోర్డుల్లోనే గోప్యత పాటిస్తున్నారు.

గుమ్మలక్ష్మీపురం మండలంలో.: ఈమండలంలో రాయగడజమ్ములో తాగునీటి ప్లాంటును ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. అయితే.. గ్రావీటీ వాటర్ సిస్టమ్ ఇక్కడ ఏర్పాటు చేయడానికి రూ.3.60 లక్షలు వినియోగించినట్లు రికార్డులు చెబుతున్నాయి. గ్రామస్తులు ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ దీన్ని ఏర్పాటుచేసినట్లు చెబుతున్నారు. ● పశువులు తాగునీరు అవసరాలు తీర్చేందుకు నీటితొట్టెలు నిర్మించినా నిరుపయోగంగా ఉన్నాయి. సాధారణంగా గిరిజనప్రాంతంలో కొండవాగుల్లో పశువులు నీళ్లు తాగుతాయి. సామూహిక ఏర్పాట్లు ఉపయోగకరంగా ఉండడంలేదు. ● సౌరశక్తిదీపాలు ఏర్పాటుచేసినా, అవి వెలగడంలేదు.

కురుపాం మండలంలో..: కురుపాం మండలంలో గుజ్జువాయి, జరడ, మర్రిపల్లి, నీలకంఠాపురం, పెదగొత్తిలి, తిత్తిరి, వలసబల్లురు, ఒప్పంగి, ఊసకొండ,జి.శివడ, మొండెంఖల్లు, పీ.లేవిడి, ఉదయపురం, ఉరిడి పంచాయతీల్లో వాటర్‌షెడ్ పనులు చేపట్టారు. ●చాలా ప్రాంతాల్లో ఇవి తూతూమంత్రంగా జరిగాయి. ● గుజ్జువాయిలో నూర్పుడు కళ్లం నిర్మించారు. ఇది తాజాగా నిర్మించినట్లు కనిపిస్తుంది. ఇవి నిబంధనలకు వ్యతిరేకంగా, పొలాల్లో నిర్మించారు. గ్రామాల్లో సామూహికంగా చేసుకోవాల్సిన నూర్పుళ్లు, పొలాల్లో ఎలా చేస్తారనే ప్రశ్నిస్తున్నారు. ● వీటి నిర్మాణంలో వైబ్రేటర్లు వినియోగించాలి. కానీ ఇక్కడ వినియోగించినట్లు తాము చూడలేదని గ్రామస్తులు చెప్పారు.

మక్కువ మండలంలో..: మక్కువ మండలంలో దబ్బగడ్డ, మార్కొండపుట్టి, నంద, పనసభద్ర, సరాయివలస గ్రామాల్లో మొత్తం 26 ఎంట్రీపాయింటు ఏక్టవిటీస్ కింద పనులు చేపట్టారు. దబ్బగడ్డలో తాగునీరు అందించేందుకు ట్యాంకర్లు ఏర్పాటుచేశారు. ఇది పూర్తిగా పనిచేయడంలేదు. ●నంద గ్రామంలో పైపులైన్లు వేయకుండా విడిచిపెట్టేశారు. ఫలితంగా ఇది ఉన్నా లేనట్లేనని గ్రామస్తులు చెబుతున్నారు. ●పెదగైసిలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ● గుంటభద్ర, అసనభద్రల్లో కొంతలో కొంత మెరుగ్గా పనిచేస్తున్నాయి.

సాలూరు మండలంలో..: సాలూరు మండలంలో కందులపదంలో తాగునీటి వ్యవస్థను ఏర్పాటుచేశారు. ఇక్కడ అంతా ఇష్టారాజ్యంగా చేశారు. పైపులు భూమిలోపల అమర్చాల్సి ఉండగా, పైపైనే పనులు నిర్వహించి మిన్నకున్నారు. కొండలపై గ్రామాల్లో వాటర్‌షెడ్ పనులు నాణ్యత లోపంలో ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల పాచిపెంట మండలంలో జరిగిన వాటర్‌షెడ్ పనులు విషయంలో నాణ్యతప్రమాణాలు దిగదుడుపుగా ఉన్నాయని, అప్పుడే శిథిలావస్థలకు చేరుకుంటున్నాయని 'ఈనాడు' బహిర్గతం చేసింది. సాలూరు మండలంలో కూడా ఇదే తంతు సాగినట్లు విమర్శలు ఉన్నాయి.

ఆర్.ఒ.ప్లాంటులు డొల్ల!: వాటర్‌షెడ్ కింద ఏర్పాటు చేసిన రక్షిత నీటిపథకాలు(ఆర్.ఒ.ప్లాంటు) అన్ని డొల్ల అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవి ఎక్కడా పనిచేయడంలేదు. కొమరాడ, మక్కువ మండలాల్లో ఏర్పాటుచేసిన ఆర్.ఒ.ప్లాంటులు అసలు వినియోగంలోనికి రాలేదు. నిర్దిష్ట ప్రామాణికాలు పాటించకుండా ఇవి ఏర్పాటుచేశారని, వీటిలో నీరు తాగినా, బోరు నీరుతాగినా ఫలితం ఒక్కటేనని ఈ రంగంలో పనిచేస్తున్న వారు కొందరు చెబుతున్నారు. ఒక్కో ప్లాంటుకు రూ.2.5లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకు వ్యయం చేశారు. ఇవేవీ అంత గొప్పగా పనిచేయడంలేదనేందుకు మక్కువ, కొమరాడ మండలాల్లో ఆర్.ఒ.ప్లాంటులే ఉదాహరణగా నిలుస్తున్నాయి. ● ఆర్.ఒ.ప్లాంటులకు చెల్లించిన ధర కంటే బయట మార్కెట్లో తక్కువ ధరకు వస్తుందని చెబుతున్నారు. ● మొత్తంపైన ఈపనులేవీ ప్రజలకు ఉపయోగకరమైనవిగా కనిపించడంలేదు.

పంచాయతీలే నిర్వహించుకోవాలి

ప్రావేశిక పనులు కేవలం మొదటి సంవత్సరంలోనే ఐడబ్ల్యుఎంపీ నిర్వహిస్తోంది. తర్వాత వాటిని పంచాయతీలకు అప్పగించాం. ఇక వాటి నిర్వహణ బాధ్యతను సర్పంచులే చూసుకోవాలి. నిర్వహణ నిమిత్తం తామేమీ వెచ్చించలేం. ప్రజలు అవసరాలు తీర్చి పనుల్లో వారి భాగస్వామ్యం పెంపొందించడానికి మాత్రమే ఇవి ఉపయోగపడతాయి. మక్కువ మండలం మార్కొండపుట్టిలో ఆర్.ఒ.ప్లాంటును అక్కడి సర్పంచి చక్కగా నిర్వహిస్తున్నారు. బయట గ్రామాలకు కూడా రక్షితనీటిని అందిస్తున్నారు. ఈస్ఫూర్తి మిగిలిన చోట్ల కనిపించడలేదు. అందుకే మూలకు చేరుతున్నాయి. మావరకు అన్ని సక్రమంగా చేశాం.

– పి.కిరణ్‌కుమార్. ఏపీడీ, ఐడబ్ల్యూఎంపీ, పార్వతీపురం



జియ్యమ్మవలస బొమ్మిక గ్రామంలో బోరు పాడవడంతో గ్రామ శివారు గెడ్డలోకి పైపులైను వేసి తాగు నీరు అందిస్తున్నారు. బోరు పైపులైనుతో వృథాగానే ఉంది.



కొమరాడ మండలం కిరికిటి గ్రామంలో తాగునీటి సరఫరాకు చేసిన ప్రయత్నం ఇది. దీనికోసం రూ.2లక్షలు వెచ్చించారు. ఇలా మధ్యలో ఆపేశారు. ఇటువంటి పనుల వల్ల గ్రామస్తులను పథకంపై ఉన్న ఆసక్తి కూడా సన్నగిల్లిపోయింది.



కురుపాం మండలం నీలకంఠాపురంలో రక్షితనీటిని అందించే లక్ష్యంతో పైపులైను వేశారు. ఇలా మురుగుకాలువలో నాసిరకం పైపులు అమర్చి నీటిని అందిస్తున్నారు. దీని వల్ల ప్రజారోగ్యానికి భంగం కలుగుతుందనే ఆందోళన గ్రామంలో వ్యక్తమవుతుంది. దీని కోసం రూ.3లక్షలు ఖర్చుచేశారు. నీరివ్వడానికి మాత్రం పథకం మొరాయిస్తోంది.



మక్కువ మండలం మార్కొండపుట్టిలోని ఆర్.ఒ. ప్లాంటు,బేషుగ్గా పనిచేస్తుందఅధికారులు చెబుతున్నా, ఇలా తాళాలు వేసే ఉంటున్నాయి. ఇది ఎప్పుడు ఉపయోగిస్తున్నారో తెలియని పరిస్థితి.



మసిమండలో ఏర్పాటుచేసి పెడస్టల్ వాటర్ ట్యాంకు ఇది. దీనికోసం రూ. లక్ష వెచ్చించారు. ఇది కూడా ఎందుకు పనికి రాని స్థితిలో మూలుగుతుంది. ప్రారంభించిన నాటినుంచే నీరివ్వకుండా మొరాయిస్తోంది.



కురుపాం మండలం గుజ్జువాయిలో నిర్మించిన నూర్పుడుకళ్లం ఇది. చూడడానికి చక్కగా కనిపిస్తున్నా, దీని నిర్మాణంలో నాణ్యతప్రమాణాలు పాటించలేదనే విమర్శ ఉంది. వైబ్రేటర్లు ఉపయోగించి కాంక్రీటు వేయాల్సి ఉన్నప్పటికీ ఎటువంటి పరికరాలు వాడకుండానే దీని పని ముగించారు. దీనివల్ల ఎవరికీ ప్రస్తుతం ఉపయోగంలేదు.



రాజీవ్ మైదానంలో రెండు జట్ల క్రీడాకారులు

ఉత్సాహంగా ఫుట్‌బాల్ లీగ్ పోటీలు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో గత 15 రోజులుగా ఫుట్‌బాల్ లీగ్ పోటీలు రాజీవ్ క్రీడా మైదానంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. మంగళవారం బుజ్జి బ్రదర్స్ వెర్సెస్ నేతాజీ జట్ల మధ్య పోటీ జరిగింది. ఇందులో 5-0 తేడాతో బుజ్జి బ్రదర్స్ జట్టు గెలుపొందింది. తొలుత రెండు జట్ల క్రీడాకారులను సంఘ ఛైర్మన్ రంగారావు దొర, అధ్యక్షులు సన్నిబాబు దొర అభినందించారు. ఈ నెల 29వ తేదీతో పోటీలు ముగిస్తాయని, ఉత్సాహవంతులైన ప్రతిభావంతులను వెలుగులోకి తెచ్చేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.శ్రీనివాసరావు, కోశాధికారి శివాజీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు



విజేతలను అభినందిస్తున్న డీఈవో అరుణకుమారి

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే అనంతపురం జిల్లాలోని కదిరిలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ క్రీడా పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటిన సందర్భంగా వారిని విద్యాశాఖ అధికారిణి ఎస్.అరుణకుమారి అభినందించారు. ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు జరిగిన పోటీల్లో ఎస్.యశ్వంత్ ప్రథమ, ఆర్.సందీప్ ద్వితీయ, తృతీయస్థానంలో ఆర్.మౌనిక, .శ్రావణి నాలుగో స్థానంలో నిలిచారని కార్యదర్శి కోరాడ గోపాలరావు తెలిపారు. జిల్లా చరిత్రలో తొలిసారిగా టెన్నికాయిట్‌కు పతకాలు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. విజేతలుగా వచ్చిన క్రీడాకారులు త్వరలో కేరళలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి లింగేశ్వరరెడ్డి, శిక్షకులు రామారావు, ప్రతినిధులు సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

26న కళా సారధి, కళా మయూరీ బిరుదులు ప్రదానం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరంలోని ప్రముఖ నృత్యాలయ సంస్థ అయిన మయూరీ నృత్యాలయ సంస్థకు కళా సారధి, కళా మయూరీ బిరుదులు వరించనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తాళ్లపాక అన్నమాచార్యుల వంశీయుల సమక్షంలో మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్ అకాడమీ ఈనెల 26వ తేదీ విజయవాడలోని మొగల్రాజపురం సిద్దార్థ ఆడిటోరియంలో అన్నమయ్య పద నృత్య యజ్ఞం నిర్వహిస్తోంది. ఇందులో పాల్గొనేందుకు మయూరీ నృత్యాలయ విద్యార్థులకు ఆహ్వానం అందింది. నాట్య గురువుగా నృత్యాలయ సంస్థ నిర్వాహకురాలు శ్రీదేవికృష్ణకు కళాసారధి, సంస్థలో ఉన్న 11 మంది విద్యార్థులకు కళా మయూరీ బిరుదుతో ఆరోజు సత్కరించనున్నారని నిర్వాహకురాలు శ్రీదేవికృష్ణ తెలిపారు.



మయూరీ నృత్యాలయ చిన్నారులు, నృత్య నిర్వాహకురాలు శ్రీదేవికృష్ణ

పార్వతీపురం ఏఎస్పీగా అమిత్



విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఏఎస్పీగా అమిత్ బర్దార్ త్వరలో జిల్లాకు రానున్నారు. 2014 బ్యాచ్ గ్రేహౌండ్స్‌కి చెందిన ఈయన స్వస్థలం రాజస్థాన్. గ్రేహౌండ్స్‌లో ఆసాల్ట్ కమాండర్ హోదాలో (ట్రైనింగ్‌లో సహాయకులు) ఉన్నారు. పార్వతీపురంలో ఏఎస్పీగా పనిచేసిన సిద్దార్థ్ కౌశల్ విశాఖపట్నం రూరల్‌కు రెండు నెలల కిందట బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న ఈ పోస్టుకు ఇన్‌ఛార్జిగా డీఎస్పీ త్రినాథరావు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం సిద్దార్థ్ కౌశిల్‌ను నర్సీపట్నం ఓఎస్‌డీగా నియమించడంతో పార్వతీపురం ఏఎస్పీగా అమిత్ బర్దార్ నియమితులయ్యారు. ఇదిలా ఉండగా, జిల్లాలో ఓఎస్‌డీగా పనిచేసిన సీహెచ్‌వీ అప్పలనాయుడు ప్రస్తుతం గుంటూరు రూరల్ ఎస్పీగా పనిచేస్తున్నారు. ఈయన స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు.



అన్ని స్థాయిల్లో నిర్మాణాలకు వర్తింపు..

పెంపు మొత్తం అన్ని స్థాయిల్లో ఇళ్ల నిర్మాణాలకు వర్తించనుంది. పునాదులకు ముందు నుంచి పైకప్పు వరకు వర్తిస్తుంది. గతంలో లింటల్, రూఫ్ స్థాయిలకే బిల్లులు చెల్లించిన పరిస్థితి ఉండేది. మంజూరు అనుమతి లేకుండా కట్టడంతో పునాదులు తీసినవి, పునాదులు ముందు దశల్లో బిల్లులు చెల్లింపులకు ప్రభుత్వం నిరాకరించింది. తాజా ఆదేశాల్లో అందరికీ అవకాశం కల్పించడంతో కొంత మేర ప్రయోజనం కలగనుంది. ఇప్పటికే కట్టిన వారికి వర్తించదు. కట్టని వారికి మాత్రమే వర్తిస్తుంది.

ఇందిరమ్మ అసంపూర్తి ఇంటికి రూ.25వేలు ఆర్థికసాయం

- జిల్లాలో 22వేల మంది లబ్ధిదారులకు ప్రయోజనం
- నిర్మాణాలకు ముందుకొచ్చే విషయమై అనుమానాలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఇందిరమ్మ పథకంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించే చర్యలు చేపట్టింది. ఒక్కో ఇంటికి రూ.25 వేల చొప్పున ఆర్థికసాయాన్ని ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. గృహనిర్మాణ శాఖకు ఆదేశాలు వెలువడ్డాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ పెంపు వర్తింపజేస్తూ ఆదేశాల్లో పొందుపర్చింది. ఆదేశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టారు.

జిల్లాలో ఇందిరమ్మలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల వివరాలు...

ఇంటి దశ	ప్రయోజనం పొందే లబ్ధిదారుల సంఖ్య
బీబీఎల్/బీఎల్	15,672
లింటల్/రూఫ్	6,750

జిల్లాలో 2006-09 మధ్యలో ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. మంజూరు చేసిన ఇళ్లు సకాలంలో నిర్మాణాలు జరగక పథకం సాగుతూ వచ్చింది. 2011-12 వరకు పథకాన్ని నిర్వహిస్తూ వచ్చారు. పథకంలో ఎక్కువ సంఖ్యలో ఇళ్లు మంజూరయ్యాయి. లబ్ధిదారులకు ఇబ్బడిముబ్బడిగా మంజూరు చేశారు. తరువాత ప్రగతి లేకపోవడంతో లబ్ధిదారులను ఒక్కొక్కటిగా కుదిస్తూ వచ్చారు. పథకంలో మూడేళ్లకు మొత్తంగా 2,82,694 ఇళ్లు మంజూరు చేశారు. ఇందులో 2,05,989 ఇళ్లు పూర్తిచేయడం జరిగింది. 24,695 మంది లబ్ధిదారులు నిర్మాణాలను అసంపూర్తిగా నిలిపివేశారు. వీరిలో కొందరు ఈ మూడేళ్లలో నిర్మాణాలు పూర్తిచేశారు. ఇంకా 22,422 మంది ఇళ్లు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వం పెంచిన ఆర్థికసాయం వీరికి వర్తిస్తుంది.

ముందుకొచ్చేనా..?

ఇందిరమ్మ పథకంలో యూనిట్ వ్యయం సరిపోక లబ్ధిదారులు నిర్మాణాలకు ముందుకు రాలేదు. దీంతో ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. గ్రామీణ ప్రాంతంలో ఒక ఇంటికి యూనిట్ వ్యయం రూ.70 వేలుగా ఉండేది. ఎస్సీలకు రూ.లక్ష, ఎస్టీలకు రూ.1.05 లక్షలు అమలుచేశారు. ఈ మొత్తానికి ఇంటి నిర్మాణసామాగ్రి పెరిగిపోవడంతో లబ్ధిదారులు నిరాకరించారు. దీంతో ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం నిర్మాణాలకు ఆర్థికసాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రకటించినా ప్రస్తుతం ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు అమలవుతున్న రూ.1.50లక్షల మొత్తాలకే ముందుకు రాని పరిస్థితిలో పెంచిన రూ.25వేలు ఏ మేరకు లబ్ధిదారులు ముందకొస్తారన్న దానిపైనా అనుమానాలు నెలకొన్నాయి. ప్రస్తుతమున్న పథకం మాదిరిగా వర్తింపజేస్తే కొంతమేరకైనా పురోగతి వచ్చే అవకాశముందని శాఖావర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

లబ్ధిదారులకు అవగాహన

ప్రభుత్వం పెంచే ఆర్థికసాయంపై లబ్ధిదారులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ మేరకు క్షేత్రస్థాయిలో ఏఈ, డీఈలకు ఆదేశాలు జారీచేశాం. నిర్మాణాలకు ముందుకొచ్చే వారికి ఆర్థికసాయం అందించే చర్యలు తీసుకుంటాం.

– రమణమూర్తి, పీడీ, గృహనిర్మాణశాఖ.

పంచాయతీ భవనాలు నిర్మాణానికి నిధుల మంజూరు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో 24 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి కలెక్టర్ వివేక్‌యాదవ్ రూ.3.60 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఒక్కో భవనాన్ని రూ.15 లక్షలతో నిర్మించాలని, బదలాయింపు కింద 90శాతం ఉపాధి నిధులు, పది శాతం ఇతర నిధులను జతచేసి నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. కురుపాం నియోజకవర్గ పరిధిలో కొమరాడ మండలం వన్నాం, ఉలిపిరి, చోళపదం, పాలెం, కొమరాడ. గుమ్మలక్ష్మీపురం మండలంలో గుమ్మలక్ష్మీపురం, పి.ఆమిటి, లక్కగూడ, బాలేసు. కురుపాం మండలంలో గుమ్మ, నీలకంఠాపురం. గరుగుబిల్లి మండలంలో బీవీపురం, దళాయివలస, కొంకిడివరం. జియ్యమ్మవలస మండలంలో మెరకనాయుడువలస, గవరమ్మపేట, కుందరతిరువాడ, పెదమేరంగి, కుదమ, లఖనాపురం. సాలూరు నియోజకవర్గ పరిధిలో మెంటాడ మండలం పెదమేడపల్లి, మక్కువ మండలం కన్నంపేట, వెంకట భైరిపురం, పాచిపెంట మండలం పనుకువలసలో భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారు.

పర్వతారోహకుడికి అభినందనలు

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: ఇటీవల ఆఫ్రికా దేశంలో కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి విజయవంతంగా తిరిగొచ్చిన జిల్లాకు చెందిన ఇద్దనవలస గ్రామ యువకుడు గొర్లె రమణను యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.సత్యనారాయణ అభినందించారు. తన కార్యాలయంలో గొర్లె రమణను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్లె రమణ ఆఫ్రికా ఖండంలోని టాంజానియా దేశంలో ఎత్తైన పర్వతం కిలిమంజరో చేరుకొని నాలుగు రోజుల పాటు ప్రయాణం సాగించి మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15న పర్వతాన్ని అధిరోహించి 600 అడుగుల ఎత్తులో మన జాతీయ జెండాను ఎగరవేయడం ఆనందంగా ఉందన్నారు. యువత రమణను చూసి అసాధ్యాన్ని సుసాధ్యంగా మలుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రబంధకులు పి.నాగేశ్వరరావు, ఖజనాధికారి వీవీ అప్పలనాయుడు, గిరిజన విద్యార్థి ఫెడరేషన్ పి.భగవాన్: జిల్లా అధ్యక్షులు దాసరి సత్యం, సెట్విజ్ సిబ్బంది పాల్గొన్నారు.



యువకుడిని అభినందిస్తున్న నిర్వాహకులు